

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 296 • పేజీలు : 8 • గురువారం 18 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

## గతంలో శాంతిభద్రతలు కరువు



- శాంతి భద్రతల అంశంపై శ్వేతపత్రం విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు
- అక్రమ కేసులు, నిర్బంధకాండ, ప్రతిపక్షాల అణచివేతపై శ్వేతపత్రం
- గతంలో సాధారణ పౌరుల పైనా కేసులు నమోదు..
- వివేకా హత్యకేసులో కేంద్ర దర్యాప్తు సంస్థకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం

7లో

## దుబాయ్ యువరాణి సంచలన ప్రకటన



- భర్తకు విడాకులు ఇస్తూ ఇన్‌స్టా వేదికగా ట్రిపుల్ తల్లాక్

**దుబాయ్,జూలై 17 :** దుబాయ్ యువరాణి షేఖా మహ్రా బిన్త్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ (30) ఓ సంచలన ప్రకటన చేసింది. ఇన్‌స్టాగ్రామ్ మిగతా 7లో



- ప్రధాని మోదీని ప్రశ్నించిన ప్రియాంక
- ప్రధాని మోదీ అసత్య ప్రచారం మానుకోవాలి
- ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేస్తున్న ప్రయత్నం ఇది..
- 'ఎక్స్' వేదికగా మోదీ సర్కార్‌పై ప్రియాంక విమర్శలు

# 8 కోట్ల ఉద్యోగాలిచ్చారా.. ఎక్కడ..?

**న్యూఢిల్లీ,జూలై 17 :** దేశంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా మరోసారి గళాన్ని విని పించారు. కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పించా మని ప్రధాని మోదీ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ప్రజల దృష్టిని మళ్లిం చేందుకు చేస్తున్న ప్రయత్నమన్నారు. ముంబయి ఎయిర్ పోర్టులో 'ఎయిర్ ఇండియా' రిక్రూట్ మెంట్ డ్రైవ్‌కు నిరుద్యోగుల వెల్లువ ఘటనను ప్రస్తావిస్తూ.. 'ఎక్స్' వేదికగా మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఇప్పటివరకు ఎన్డీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 8 కోట్ల మిగతా 7లో



# గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్

- ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి
- మావోయిస్టులు, పోలీసులకు మధ్య కాల్పులు..
- దాదాపు ఆరు గంటల పాటు కాల్పులు..
- మృతుల్లో ఇద్దరు తెలుగువాళ్లు ఉన్నట్లు సమాచారం

**గడ్చిరోలి, జూలై 17 :** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీ సులకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని వండోలి గ్రామం సమీపంలో 12 నుంచి 15మంది మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో ఉదయం 10గంటల సమయంలో డిప్యూటీ ఎస్పీ సారథ్యంలో పోలీసులు మిగతా 7లో

## నీతి ఆయోగ్‌లోకి రామ్మోహన్‌నాయుడు

- రామ్మోహన్ నాయుడుకు అరుదైన అవకాశం
- ప్రత్యేక ఆహ్వానితుడిగా నియామకం



**న్యూఢిల్లీ,జూలై 17 :** నీతి ఆయోగ్ ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు నియమి తులయ్యారు. కేంద్రంలో కొత్త మిగతా 7లో

## అజిత్ పవార్‌కు ఎదురుదెబ్బ

- నలుగురు ఎన్సీపి నేతలు పార్టీకి గుడ్‌బై
- అనేకులు మళ్లీ పవార్ గూటికి చేరేందుకు యత్నం



**ముంబయి,జూలై 17 :** మరికొద్ది మాసాల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నవేళ.. అజిత్ పవార్ సారథ్యంలో మిగతా 7లో

## పోలవరం నిధులపై స్పష్టత ఏది..?

- చంద్రబాబుపై షర్మిల విమర్శలు



**అమరావతి,జూలై 17 (ఆంధ్రపత్రిక):** అయినను పోయి రావలె హస్తినకు అన్నట్లుంది ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమిలో పెద్దన్న పాత్రగా, ఢిల్లీలో చక్రం తిప్పాల్సిన తమరు..ఢిల్లీ చుట్టూ ఎందుకు చక్కర్లు కొడుతున్నట్లు అని మిగతా 7లో

## ఎపిలో కొత్త విమానాశ్రయాలు?



- ఎపిలో మూడు చోట్ల కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు..
- కనెక్టివిటీ పెంపుతో పాటు ఆర్థిక పురోగతికి కూడా ప్రోత్సాహం
- ఎపిలో ఊపందుకున్న అభివృద్ధి కార్యక్రమాలు
- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు,ఎంపీ పురందేశ్వరి

**అమరావతి,జూలై 17 (ఆంధ్రపత్రిక):** కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ మిగతా 7లో

## తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు

- అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య
- జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయం



**హైదరాబాద్, జూలై 17 (ఆంధ్రపత్రిక):** రుణ మాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం మిగతా 7లో

## ఎపి పునర్నిర్మాణం కోసం ప్రయత్నాలు



- వైసిపి అరాచక పాలన కారణంగా దివాళా
- అన్ని రంగాల్లో వెనకబడి పోయిన రాష్ట్రం
- సంపద సృష్టికి సిఎం చంద్రబాబు కృషి
- ఢిల్లీలో బిజీగా ఉన్న మంత్రి సత్యకుమార్

**న్యూఢిల్లీ,జూలై 17 :** వైసీపీ అరాచక పాలన కారణంగా రాష్ట్రం అన్ని రకాలుగా వెనుకబడిందని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. తాము సంపద సృష్టిస్తున్నామని.. మిగతా 7లో

## నాస్కామ్‌కు లోకేశ్ ఆహ్వానం



- ఏఐ, డేటా సెంటర్‌కు విశాఖ అనుకూలం..
- ఏపీలో పెట్టుబడులకు అత్యుత్తమ సౌకర్యాలు
- నిరంతర విద్యుత్, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

7లో

## ఎపికి 'హోదా' అవసరం



- భూహక్కు చట్టం రద్దును స్వాగతిస్తున్నాం..
- ప్రత్యేక హోదా కోసం పోరాడాల్సిందే..
- జగన్ పాలనలో అధోగతి పాలైన ఎపి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అమరావతి,జూలై 17 (ఆంధ్రపత్రిక):** భూ హక్కు చట్టం రద్దును స్వాగతిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మిగతా 7లో

## సీఎంవో ఆదేశాలతో విచారణ

- మంత్రులు, అధికారులు పేషీల్లో కోవర్టులున్నారా..?
- అధికారులిద్దరూ బిజినెస్ రూల్స్ పాటించారా..?
- బిజినెస్ రూల్స్ ఉల్లంఘన జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణ
- అనుమతి లేకుండా జీపీఎస్ జీవో విడుదలపై అనుమానాలు




**అమరావతి,జూలై 17 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ అనుమతి లేకుండా జీపీఎస్ జీవో, గెజిట్ విడుదలపై సీఎంవో సమాచారం సేకరిస్తోంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో విచారణ ప్రారంభించారు. ఆర్థిక శాఖ, న్యాయ శాఖల్లో పనిచేసే వాళ్లలో ఎవరు దీనికి కారకులనే మిగతా 7లో

## పెద్దిరెడ్డికి షాక్..

- అక్రమిత భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేత
- పెద్దిరెడ్డి దోపిడీపై,కబ్జాలపై విచారణ జరపాలి
- ఈ భూములపై లివిజన్ పిటిషన్ వేయండి



**అమరావతి,జూలై 17 (ఆంధ్రపత్రిక):** వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బిగ్‌షాక్ మిగతా 7లో

## నెల్లూరులో సందడి వాతావరణం

- నెల్లూరులో మొదలైన రొట్టెల పండగ సందడి
- నేడు గంధం కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు
- 18 నుంచి ఈనెల 21 వరకు రొట్టెల పండుగ
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలి వస్తున్న భక్తులు
- భక్తులకు నీరు, భోజనం, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి





**నెల్లూరు,జూలై 17 (ఆంధ్రపత్రిక):** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన నెల్లూరు భార షాహిద్ దర్గా రొట్టెల పండుగ సంద డి నెలకొంది. పండుగకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు . ప్రతి సంవత్సరం మోహారం తరువాత రోజు రొట్టెల మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# గురువాగ్గేయకారుడు

ఎందరో మహానుభావులు వాగ్గేయకారులుగా భక్తిసాగరంలో పుడమిని పులకింపజేశారు. వారిలో శ్రీ నారాయణతీర్థుడి స్థానం విశేషమైంది. యక్షగాన సంప్రదాయానికి, భజన సంప్రదాయానికి మనదైన కూచిపూడి నృత్యానికి పూనికగా,భూమికగా నిలిచినవాడు నారాయణతీర్థుడు. సిద్ధేంద్రయోగి వంటివారికి పథనిర్దేశం చేసిన గురువర్యుడు. త్యాగయ్య గురువు శొంఠి వెంకటరమణయ్య తండ్రి వెంకటసుబ్బయ్య కూడా నారాయణతీర్థుడిని గురువుగా తన గుండెలో నిలుపుకున్నారు. 'శ్రీకృష్ణతత్త్వం' తెలియాలంటే లీలాశుకుని,జయదేవుని, నారాయణతీర్థుని కృతులను ఆలకిస్తే,సర్వం బోధపడుతుందని మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య వంటివారు పలుమార్లు చెప్పారు. ఈ ముగ్గురు మహనీయులలో నారాయణతీర్థుడు మన తెలుగువాడు. ఎందరో వాగ్గేయకారులకు, నాట్యాచారులకు పరమగురువుగా ప్రబోధం చేసినవాడు. నారాయణతీర్థుడు అనగానే గుర్తుకు వచ్చేది 'తరంగాలు'. కృష్ణం కలయ సఖి సుందరం, బాల గోపాలకృష్ణ పాహి పాహి.. వంటివి నృత్య ప్రదర్శనలలో తరచూ మనకు వినిపించే గీతాలు. శరణం భవ కరుణాం మయి, ఆలోకయే శ్రీ బాలకృష్ణం, గోవర్ధన గిరిధర... మొదలైన కీర్తనలు యావత్తు దక్షిణభారతంలోనే బహుళ ప్రచారంలో ఉన్నాయి. తరంగాలలో ఉండే రుచే వేరు, ఆ మత్తు,గమ్మత్తు వేరు. అనుభవించినవారికి అర్ధమవుతుంది. ఆ దివ్య గానామృతంలో మునిగితే బయటకు రావడం అసాధ్యం. దరువులు,జతులతో సాగే ఈ గాన సంప్రదాయం పరమ విలక్షణమైంది. ఇది పూర్తిగా మనదైన విద్య, మనదైన కళ, మనదైన సంప్రదాయం. బాలగోపాల మా ముద్ధర.... తరంగాన్ని రాత్రంతా పాడుతూ,ఆడుతూ తాదాత్మ్యం చెందుతూ వేడుక చేసుకొనే సంప్రదాయం నిన్నమొన్నటి వరకూ ప్రకాశం జిల్లా అద్దంకి సీమలో ఉండేది.రామాయణంవారు, బొమ్మరాజువారు,ఘోరకవివారు తరంగగానంలో ప్రసిద్ధులు. ఘంటసాల వెంకటేశ్వరరావు మొట్టమొదటగా విన్నది, నేర్చుకున్నది తరంగాలనే. మేనమామ ర్యాలి పిచ్చయ్య తరంగగానంలో ప్రముఖులు. ఘంటసాల తండ్రి కూడా తరంగాలు అద్భుతంగా పాడేవారు. సుప్రసిద్ధ నాటి భానుమతి కుటుంబానిది కూడా అదే సంప్రదాయం. శరణం భవ కరుణాం మయి వంటి తరంగాలను ఆమె సినిమాల్లో స్వయంగా పాడారు కూడా. ఇప్పటికీ అద్దంకి,ఒంగోలు ప్రాంతంలో తరంగగానం చేసేవారు ఎందరో ఉన్నారు. నారాయణతీర్థుడుజి సింగరకొండ నృసింహస్వామి సన్నిధిలో గడిపినప్పుడు ఆ ప్రాంతానికి చెందిన అరవై గ్రామాలవారు స్వయంగా ఆయన నుంచే తరంగాలు నేర్చుకున్నారు. అట్లే,కృష్ణా జిల్లా దివిసీమలోని శ్రీకాకుళం, కూచిపూడి ప్రాంతాలలోనూ తరంగగాయకులు ఉన్నారు. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు సైతం వడలు మరచి నృత్యం చేస్తూ,భక్త్యావేశంతో పాడే ఈ సంప్రదాయం తమిళ, కన్నడిగులను కూడా విశేషంగా ఆకర్షించింది.ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణాతీరంలో తరంగసంప్రదాయం వందల ఏళ్ళు విలసిల్లింది. ఇప్పటికీ, ఒంగోలుకు చెందిన ఘోరకవి సంపత్ కుమార్ వంటివారు ఈ సంప్రదాయానికి దివిటీ పడుతూ మన మధ్యనే ఉన్నారు.తరంగాలను 'శ్రీకృష్ణ లీలా తరంగిణి' పేరుతో నారాయణ తీర్థుడు రచించారు. భాగవతంలోని దశమ స్కంధం నుంచి కథలను,విశేషాలను తీసుకొని కీర్తనలుగా మలచారు. రుక్మిణీ కల్యాణంతో ఈ మహారచన సంపూర్ణమవుతుంది.ఈ కృతులలో శ్రీకృష్ణుడి లీలలు పరమ సమ్మోహనంగా ఆకృతిదాల్చాయి. మొత్తం 12 భాగాల్లో 152 కీర్తనలు ఉంటాయి.కొన్ని ప్రక్షిప్తాలను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య పెరుగుతుంది. ప్రతి కీర్తనకుముందు శ్లోకం ఉండడం ఇందులో ప్రత్యేకత. మధ్య మధ్యలో గద్యాలు, దరువులు, జతులు ఉంటాయి. ఇంతటి విశేష రచన దేశంలో ఎక్కడా కనిపించదు. కీర్తనలన్నీ సంస్కృతంలో రాసినా,తెలుగు వింటున్నంత తేటగా ఉంటాయి. సంగీతం,సాహిత్యం, నృత్యాత్మకం ముప్పేటలుగా ముడివేసుకొని సాగే ఈ కీర్తనలు రస, భావ, భక్తిబంధురాలు. ఇటువంటి మహాసృష్టి చేసిన నారాయణతీర్థుడి స్వగ్రామం గుంటూరు జిల్లా మంగళగిరి దగ్గర కాజా.వీరి పూర్వనామం తల్లావజ్ఝల గోవిందశాస్త్రి. ఒక సందర్భంలో, వేదాద్రిలోని కృష్ణానదిలో మనఃసన్యాసం తీసుకొన్నారు. ఆ తర్వాత వారణాసికి పయనమయ్యారు. అక్కడ యతీంద్రుడిగా దీక్ష ధరించారు. ఒరిస్సా మొదలు దక్షిణాది రాష్ట్రాలన్నీ సంచరించారు. ఎక్కడెక్కడో తపస్సు చేశారు. నిత్యం గానం,ధ్యానంలో తరించారు. సద్గురు శివనారాయణ తీర్థుడుగా ప్రసిద్ధికెక్కారు. ఆంధ్రదేశంలోని కృష్ణాతీరంలో పుట్టి, తమిళనాడులోని కావేరీ నదీ పరీవాహక ప్రాంతంలోని తిరుపుందుర్తిలో యోగ మార్గంలో సజీవ సమాధి అయ్యారు. తెలుగు తిథుల ప్రకారం ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి వీరి జననం.మాఘ శుద్ధ అష్టమి వీరు జీవసమాధియైన రోజు. వీరు క్రీ.శ 1600-1700 సంవత్సరాల మధ్య జీవించినట్లుగా తెలుస్తోంది.పుణ్య దినాల్లో జన్మస్థలమైన కాజా లోనూ, తుది పయనం చేసిన తిరుపుందుర్తిలోనూ ప్రతిఏటా పెద్దఎత్తున ఉత్సవాలు జరుగుతాయి.ఈ రెండు ప్రదేశాలలోనే కాక,యావత్తు దక్షిణాదిలో సంగీత ప్రియులు, భక్తులు శ్రీనారాయణతీర్థుడిని స్మరిస్తూ తరంగ గానం చేస్తూ నీరాజనాలు పలుకుతారు. 'తరంగ కాలక్షేపం' గొప్ప ఆచారంగా తెలుగునాట ప్రసిద్ధి. ఎందరినో తరింప జేసి, ఎందరో శిష్యప్రశిష్యులను సంపదగా పొందిన నారాయణ తీర్థుడు పరమ పుణ్యుడు,ధన్యుడు. తరంగాలతో పాటు పారిజాతాపహరణం (తెలుగు యక్షగానం), శాండిల్య భక్తిసూత్ర వ్యాఖ్య, భాట్ట భాషాప్రకాశం వంటి ఎన్నో విశిష్ట రచనలు చేశారు. కొన్ని ముద్రితములుగా, కొన్ని అముద్రితములుగా కాశీ విశ్వవిద్యాలయంలో ఉన్నట్లు చెబుతారు.నారాయణతీర్థుడు తీర్చిదిద్దిన సంప్రదాయాన్ని నిలబెట్టడమే మనం ఆ మహావాగ్గేయకారునికి ఇచ్చే నిజమైన నివాళి. ఈ సంప్రదాయాన్ని నిలబెట్టాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి.తరంగాలు మిగిలిన వాగ్గేయకార కీర్తనల వంటివి కావు. తగుమాత్రం రాగంతో, భావానికి ప్రాధాన్యతనిస్తూ, పూర్తి భక్తిభావంతో, లయ ప్రధానంగా, భజన/యక్షగాన సంప్రదాయంలో సాధన చేయాలి.పాడుతూ నాట్యం చేస్తూ,నాట్యం చేస్తూ పాడే గొప్ప విన్యాసం ఈ సంప్రదాయంలో ఉంటుంది. మంచి మృదంగ వాద్య సహకారం అవసరం. ఘోరకవి సంపత్ కుమార్ వంటివారితో తెలుగునేల నలుచెరుగులా ఔత్సాహికులకు శిక్షణ ఇప్పించడం ద్వారా ఈ సంప్రదాయాన్ని నిలుబెట్టుకోవచ్చు. శ్రీ నారాయణ తీర్థునిపై జయదేవుని ప్రభావం ఉన్నదని పెద్దలు చెబుతారు.కీర్తనా రచనలో తాళ వైవిధ్యం ప్రత్యేక ఆకర్షణ. పల్లవి,చరణాలు వివిధ తాళాలలో పాడుతూ ఉంటే? పాడేవారే కాక, వినేవారు కూడా మైమరచి నాట్యం చేసేలా అంతటి ఆకర్షణ ఉంటుంది. దరువులు, జతులు సమ్మోహనం చేస్తాయి. ప్రసిద్ధమైన రాగాలే కాక, కర్ణాటక సారంగ,మంగళకాపి వంటి 'అపూర్వ',అపురూప రాగాలను కూడా నారాయణతీర్థుడు లోకానికి పునఃపరిచయం చేశారని పండితులు చెబుతారు. హిందుస్థానీ రాగమైన ద్విజావంతి వంటి రాగాలను కర్ణాటక సంగీతంలోకి తెచ్చినవారిలో తీర్థులవారిని మొదటివారుగానూ కొందరు చెప్పుకొస్తారు. కర్ణాట క సంగీతానికి బహుళ ప్రాచుర్యం తెచ్చిన తొలితరం వాగ్గేయకారులలో నారాయణ తీర్థుడి స్థానం విలక్షణమైంది. గీతం -వాద్యం- నృత్యం మూడింటిని సమప్రతిభతో వెలయించిన పర మోత్తమ వాగ్గేయకారుడు. 'పరమ భాగవతోత్తముడు' శ్రీ నారాయణతీర్థుడు పదహారణాల తెలుగువాడు.

## న్యాయమూర్తి, పండితుడు, పరిశోధకుడు

# జయంతి రామయ్య పంతులు



ఉపాధ్యాయునిగా బాధ్యత నిర్వహిస్తూనే న్యాయశాస్త్రం చదివారు. జిల్లా మేజిస్ట్రేటుగా నియమితులయ్యారు. అలా కొనసాగుతూనే పలు శాసనాలు వెలికితీశారు. తెలుగు భాషాప రంగా ఎన్నో చారిత్రక పరిశోధనలు నిర్వహించారు. వ్యవహారిక భాషావిధానం పట్ల మక్కువ చూపకుండా గ్రాంధిక వాదిగానే మిగిలిపోయారు జయంతి రామయ్యపంతులు. జయంతి రామయ్య 1860 జూలై 18న జన్మించారు. తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం సమీపంలోని ముక్తేశ్వరం వారి జన్మస్థలం. తల్లి సోమమ్మ, తండ్రి రామయ్య. వీరిది పండిత వంశం. ప్రాథమిక విద్య ముక్తేశ్వరంలో పూర్తిచేసిన రామయ్య అటు తర్వాత అమలాపురంలో విద్య కొనసాగించారు. 1882లో డిగ్రీ పూర్తిచేసిన రామయ్య 1884లో పిఠాపురం రాజా వారి పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అలా కొనసాగుతూనే న్యాయశాస్త్రం చదివి 'లా' పట్టా అందుకున్నారు. కొద్దికాలం మాత్రమే న్యాయవాదిగా కొనసాగిన రామయ్య 1911లో జిల్లా మేజిస్ట్రేటుగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి బ్రిటిష్ పాలనలో న్యాయమూర్తిగా సామాన్య ప్రజలకు మేలు చేసేందుకు శత విధాల ప్రయత్నించారు.హిందూ సంప్రదాయాలు, చరిత్ర తెలుసుకోవాలనే అభిలాష చిన్నతనం నుంచీ ఉండేది. జిల్లా మేజిస్ట్రేటుగా కొనసాగుతూనే ఆ వైపుగా దృష్టి సారించారు. అలానే తెలుగు యొక్క ప్రాధాన్యతలు తెలుసుకోటానికి కూడా కృషి చేశారు. పరిశోధనలూకొనసాగించారు. 1911లో జిల్లా మేజిస్ట్రేటుగా బాధ్యతలు చేపట్టిన రామయ్య ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగా కూడా పనిచేశారు. వీరు ఎక్కడ పనిచేసినా, సాయంత్రం తన కిష్టమైన సాహిత్య కార్యక్రమాలలో పాల్గొనటం ఆనవాయితీగా మలుచుకున్నారు. న్యాయమూర్తి స్థాయిలో వుండి, సామాన్యులతో కలిసి తిరగటం, వారి మధ్య కూర్చోవటం సమంజసంగా ఉండదని పలువురు సన్నిహితులు ఆ విధానం మార్చుకోమని రామయ్యకు సూచించటం కూడా జరిగింది. అయినా, వారు తన దినచర్యలో ఏ విధమైన మార్పు చేయలేదు. ఇంట్లోనే కూర్చుంటే సమాచారం సేకరించటం సాధ్యం కాదనే అభిప్రాయంతో ఆయన యథావిధిగా వ్యవహరించే వారు. చరిత్ర, శాసనాలు ప్రజలకు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో "ఆంధ్ర సాహిత్య పరిషత్ ఏర్పాటు చేశారు. దీని ఏర్పాటుకు పిఠాపురం, బొబ్బిలి, వెంకటగిరి సంస్థానాధీశుల్లాంటివారు సహాయ సహకారాలందించారంటే రామయ్య గారి పట్ల వారికున్న గౌరవం అంచనా వేసుకోవచ్చు. ఈ సాహిత్య పరిషత్ తరపున ఒక మాస పత్రికను కూడా ప్రచురించి, తను సేకరించిన సమాచారాన్ని దానిలో ప్రచురిస్తూ ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేవారు. సాహిత్య పరిషత్ కార్యక్రమాల ద్వారా ఎన్నో ప్రాచీన శిలాశాసనాలను వెలుగులోకి తెచ్చారు. అయిదువేల తాళపత్ర సంపుటాలను కూడా సేకరించినట్లు చరిత్ర చెపుతుంది. ఈ ఆంధ్ర సాహిత్య పరిషత్తును మద్రాసులో కొనసాగించినా, కొంతకాలం తర్వాత కాకినాడకు తరలించారు. అలా మార్చటం వల్ల తెలుగువారు ఎక్కువగా వున్న ప్రదేశంలో సాహిత్య పరిషత్ అభివృద్ధికి ఎక్కువగా సహాయ, సహకారాలు అందేవి. యుద్ధమల్లుని శిలాశాసనం వెలికితీసింది రామయ్య గారేనట. ఆయన తెలుగులో రాసిన పద్యాలను వెలుగులోకి తెచ్చి మరో భారతాన్ని తెనిగించిన నన్నయ కన్నా ముందే తెలుగుభాష వుందన్న విషయాన్ని సాధికారికం, సహేతుకంగా ఆధారాలతో నిరూపించారు. అలానే విజయనగర చరిత్ర, సంగమ వంశ రాజులకు, తుళు వంశ రాజులకు మధ్య సాళువ వంశరాజులు పాలించిన విషయాన్ని తన పరిశోధనల ద్వారా 'దేవుల పల్లి' శాసనం ద్వారా నిరూపించారు. ప్రాచీనాంధ్ర శిలాశాసనాలలోని పద్యాలను సేకరించి, వాటిని క్రోడీకరించి 'శాసన పద్య మంజరి' పేరుతో రెండు సంపుటాలు ముద్రించారు. దానితోపాటు 'దక్షిణ హిందూ దేశ శాసనములు' అనే గ్రంథం కూడా ముద్రించారు. పలుగ్రంథాలు వెలువడిన తర్వాత వారి పేరుకు చివర 'పంతులు' అనే పదం చేర్చటంజరిగిందంటారు.తెలుగు భాష పూర్వపరాలు తెలుసుకోవటం కోసం అనేక పరిశోధనలు చేసి, నన్నయ కన్నా ముందే తెలుగుభాష వుందని రుజువు చేసిన రామయ్య పంతులు వాడుక తెలుగును ప్రోత్సహించటానికి ఇష్టపడలేదు. తెలుగును వ్యావహారిక భాషగా మార్చాలని ఉద్యమాలు నిర్వహించిన గిడుగు రామ్మూర్తి పంతులు, జయంతి రామయ్య పంతులు సమకాలికులే. అలాగే "దేశమంటే మట్టి కాదోయ్" అంటూ అచ్చ తెలుగులో తెలుగువారి ప్రాధాన్యతను చాటిచెప్పిన గురజాడ అప్పారావు కూడా వీరికి సమకాలికులే ! అయినా జయంతి రామయ్య పంతులు మాత్రం గ్రాంథిక భాష పట్లే మొగ్గు చూపేవారు. గ్రాంథిక భాషావాదిగా తనను తాను ప్రకటించుకున్న జయంతి రామయ్య పంతులు 1941 ఫిబ్రవరి 19న స్వర్గస్తులయ్యారు.

-దాసరి ఆళ్వారస్వామి

## ఓపెన్ వర్సిటీ స్థాపకులు

# భవనం వెంకట్రామ్



అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ పేరు రాగానే రెండు ప్రధాన అంశాలు గుర్తుకు వస్తాయి. ఒకటి భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి, ఆయన ఆహ్వానంపై హాజరైన, విద్యాభ్యాస సమయంలో ఆయనకు సన్నిహితంగా మెదిలిన ఎన్టీ రామారావుకు ఆ సంఘటనే రాజకీయాలలోకి రావడానికి ప్రేరణగా భావించడం, రెండవది చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ఇరువురు భవనం మంత్రి వర్గంలో పని చేయడం. భవనం వెంకట్రామ్ (జూలై 18, 1931-ఏప్రిల్ 7, 2002) అని అందరూ పిలిచే భవనం వెంకట్రామిరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 9వ ముఖ్య మంత్రి. ఆయన 1982 ఫిబ్రవరి 24 నుండి సెప్టెంబర్ 20 వరకు ఏడు నెలల పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించారు. రాష్ట్ర గత ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు, వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆయన మంత్రి వర్గములో కలసి మంత్రులుగా పనిచేశారు. వెంకట్రామ్ 1931 జూలై 18 న గుంటూరు జిల్లా ముప్పాళ్ల మండలం గొల్లపాడు గ్రామంలో జన్మించారు. ఆయన గుంటూరు పట్టణములో న్యాయవాద వృత్తి ప్రాక్టీసు చేసేవారు. రాజకీయాలలో రాక ముందు ఆయన పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వములో మంత్రి అయిన కందుల ఓబులరెడ్డి దగ్గర పర్సనల్ అసిస్టెంటుగా పనిచేశారు. 1978లో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వములో విద్యా శాఖా మంత్రిగా చేరి శాసన మండలికి నియమితుడైనారు. వెంకట్రామిరెడ్డి కుల రాజకీయాలకు వ్యతిరేకముగా పేరులోని రెడ్డి వదిలివేశారు. తరువాత అధికారములోకి వచ్చిన అంజయ్య మంత్రివతంలో కూడా మంత్రిగా కొనసాగారు.కాంగ్రెస్ అధిష్టానంతో సన్నిహిత సంబంధాలు కలిగిన వెంకట్రామ్ 1982లో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గ అండతో ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి తన ఒకనాటి రూం మేట్ అయిన నందమూరి తారక రామారావును ఆహ్వానించారు. ఆయన హాజరు కాగా, ఆ సంఘటనే రామారావుకు రాజకీయాలలోకి రావలన్న ఆలోచనకు బీజము పడినదని చెబుతారు. పలనాడు ప్రాంతానికి చెందిన వెంకట్రామ్... నందమూరి తారక రామారావుకు గుంటూరులోని ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల (ఎ.సి.కాలేజి)లో చదివే రోజులలో సన్నిహిత స్నేహితులు. 7 నెలల పాలన తర్వాత ఆయన అధిష్టాన వర్గము కోరిక మేరకు రాజీనామా చేసి కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు మార్గము సుగమము చేశారు. 1982లో దేశములోనే మొదటిదైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఓపెన్ యూనివర్శిటీ)ను నెలకొల్పడం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా సాధించిన పనులలో ఒకటి. కొంతకాలం రాజకీయ సన్యాసము తరువాత వీ.పీ.సింగ్ నేతృత్వంలో జనతా దళ్ పార్టీలో చేరి, తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. 2000లో రాం విలాస్ పాశ్వాన్, లోక్ జన శక్తి అనే కొత్త పార్టీ పెట్టినప్పుడు ఆయన ఆ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షుడయ్యారు. ఆయన సతీమణి భవనం జయప్రద 1967 నుండి 1978 వరకు వినుకొండ నియోజక వర్గం నుండి శాసనసభ సభ్యురాలుగా గెలుపొందారు. ఆమె పి.వి.నరసింహారావు మంత్రివర్గంలో, జలగం వెంగళరావు మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారు. వెంకట్రామ్ 2002 ఏప్రిల్ 7 న 71 సంవత్సరాల వయసులో గుండె పోటుతో హైదరాబాదులోని మహావీర్ ఆసుపత్రిలో మరణించారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల

## అద్భుత నటనకు చిరునామా

# ఎస్.వి.రంగారావు



తెలుగు సినిమా చరిత్రలో కలకాలం నిలిచి ఉండే విశ్వ నట చక్రవర్తి సామర్ల వెంకట రంగారావు... ఎస్.వి. రంగారావుగా పిలుచుకునే ఆయనను పరిచయం చేయాల్సిన అవసరం ఉండదు.. ఆయన వేసిన పాత్రలు, చెప్పిన డైలాగులు తెలుగు వాడి గుండెల్లో పదిలంగా ఎప్పటికీ నిలిచే ఉంటాయి.. ప్రతినాయకుని పాత్రలతో పాటు అనేక కుటుంబకథా చిత్రాలలో అత్యద్భుతంగా నటించి, తన నటనా చాతుర్యంతో మెప్పించిన మహానటుడాయన. తన నట విశ్వరూపంతో కథానాయకుల కన్నా ఎక్కువగా పేరు సంపాదించిన ఎస్.వి. రంగారావు కృష్ణా జిల్లాలోని నూజివీడులో జూలై 3వ తేదీ 1918 సంవత్సరంలో జన్మించారు. రంగారావుకు చిన్నతనం నుంచీ నటనంటే ప్రాణం. అందువల్ల తన డిగ్రీ విద్య పూర్తయిన తరువాత 'వరూధిని' చిత్రంతో చిత్రరంగంలోకి ప్రవేశించారు. అయితే ఆయన ఊహించినట్లు మొదటి చిత్రం తరువాత ఆయనకు సినిమాలలో వేషాలు వేసే అవకాశం రాలేదు. దాంతో ఆయన కొంత కాలం టాటా వారి సంస్థలో పని చేశారు. అయినప్పటికీ నటుడు కావాలన్న పట్టుదలతో తిరిగి 'పాతాళ భైరవి' చిత్రంలో నేపాలి మాంత్రికుడి వేషం ద్వారా ప్రవేశించారు. ఆ చిత్రంలోని నేపాలి మాంత్రికుడి పాత్ర ఆయనకు విశేషమైన గుర్తింపును తీసుకొచ్చింది. పండిత, పామరుల ప్రశంసలకు పాత్రులను చేసింది. ఆ పాత్రే ఆయనకు విజయ సంస్థలో శాశ్వత నటుడిగా స్థానాన్ని కల్పించింది. ఈ క్రమంలోనే పింగళి, సముద్రాల.. ఇంకా అనేకమంది గొప్ప రచయితలు ఆయనలోని నట విరాట్ రూపాన్ని తమ డైలాగులతో ఆవిష్కరింపచేశారు. పాతాళభైరవి చిత్రంలో 'మహాజనానికి మరదలు పిల్ల', 'శృంగారం శాయవే బుల్‌బుల్', 'సాహసం శాయరా డింభకా'.. ఇలా ఆయన నోట పలికిన ప్రతీ మాటా ప్రసిద్ధమై ప్రేక్షకులను అమితంగా రంజింప చేశాయి. ఇలా దాదాపు మూడు దశాబ్దాలపాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో మూడొందల చిత్రాలకు పైగా ఆయన నటించారు. రావణుడు, హిరణ్య కశిపుడు, ఘటోత్కచుడు, కంసుడు, కీచకుడు, నరకాసురుడు, మాంత్రికుడు లాంటి ప్రతినాయక పాత్రలనే కాక అనేక సహాయ పాత్రలలో తనదైన ముద్ర వేశారు. 'వివాహ భోజనంబు వింతైన వంటకంబు' అంటూ మాయాబజార్‌లో, భక్త ప్రహ్లాదలో హిరణ్యకశిపుడుగా ఆయన చూపిన పద్య వాచక పటిమ, కీచకుడిగా, దుర్యోధనుడిగా, రావణ బ్రహ్మగా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పౌరాణిక ప్రతినాయక పాత్రలు...అన్నింటా ఆయన నటన అనన్య సామాన్యం., 'నటనకే నటనను నేర్పిన నటుడాయన. ఆయన నటనలోని ప్రతీ అంశమూ ఓ వైవిధ్యమే. తనదైన శైలిలో ఆయన చేసే సంభాషణల ఉచ్చారణ, ఆ విరుపు, హావ భావాలు ఆయనకు మాత్రమే సొంతం. 'పెళ్లి చేసి చూడు చిత్రంలో ఆయన పోషించిన 'వియ్యన్న' పాత్ర కూడా తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాగే, 'దీపావళి', 'అనార్కలి', 'మహాకవి కాళిదాసు', 'భట్టివిక్రమార్క', 'బొబ్బిలియుద్ధం', 'చరణదాసి', 'లక్ష్మీ నివాసం', 'జయభేరి' ఇలా ఒక పాత్రకు మరో పాత్రకూ సంబంధం లేకుండా జీవితంలో ఎన్ని పార్శ్వాలున్నాయో, ఎన్ని కోణాలున్నాయో, ఎన్ని ఉదత్తానుదాత్త స్వరాలున్నాయో అన్నింటినీ తన అభినయంలో ప్రదర్శిస్తూ, తన గొంతులో ధ్వనింపచేసిన నటవిరాట్టు రంగారావు.నాదీ ఆడజన్మే, సుఖదు:ఖాలు వంటి గొప్ప చిత్రాలను నిర్మించి సామాజిక చిత్రాలపై తనదైన సరళిని ప్రేక్షకులకు పరిచయం చేశారు. దర్శకత్వం మీది ఆసక్తితో చదరంగం, బాంధవ్యాలు చిత్రాలకు దర్శకత్వం కూడా వహించారు. బతుకుతెరువు, బంగారుపాప, బందిపోటుదొంగలు, తాతామనవడు, రాజు పేద, గుండమ్మ కథ, ఇలా అనేక ఆణిముత్యాలైన చిత్రాలు ఆయనకు ఎనలేని కీర్తిని సంపాదించిపెట్టాయి. చార్లీ చాప్లిన్ వంటి మహా నటుని ప్రశంసలు అందుకున్న గొప్ప నటుడాయన. 'నర్తనశాల'లో అద్దం ముందు తనను తాను చూసుకుంటూ తన సోయగానికి తానే మురిసిపోయే కీచకుడి పాత్రలో రంగారావు నటన అద్భుతం. 'చదరంగం'లో అంధుడైన ఒక మాజీ సైనికాధికారి పాత్ర, 'తోడికోడళ్లు'లో మతిమరుపు లాయరు కుటుంబరావు పాత్ర, 'కత్తుల రత్తయ్య'లో రౌడీపాత్ర, 'అనార్కలి'లో అక్బర్ పాత్ర, 'పాండవ వనవాసం'లో దుర్యోధనుడిపాత్ర ఒకటేమిటి తెలుగువారి గుండెల్లో కలకాలం నిలిచిపోయే పాత్రలెన్నో ఆయన చేశారు. అలాగే, 'భక్తప్రహ్లాద', 'చెంచులక్ష్మి', 'దీపావళి'.. ఇలా ఒకటేమిటి ఆయన నటించిన ప్రతీ చిత్రమూ ఒక మహాద్భుత రససాగరమే. అలాగే, 'గుండమ్మకథ', 'దేవుడు చేసిన మనుషులు', 'దసరాబుల్లోడు' చిత్రాల్లో ఆయన నటన అనితరసాధ్యం. ఆయన ఎంత గొప్ప నటుడో .. అంతటి మంచి కథా రచయిత కూడా . ఆయన రాసిన కథలు అనేకం ఆరోజుల్లో ఆంధ్ర సచిత్ర వారపత్రిక, యువ, వెండితెర తదితర పత్రికల్లో ప్రచురణకు నోచుకోవడం విశేషం. నర్తనశాలలో ఆయన నటనకు గాను భారత రాష్ట్రపతి పురస్కారమే కాకుండా ఇండోనేషియా ఫిల్మ్ ఫెస్టివల్ పురస్కారం కూడా అందు కున్నారు. ఆయన దర్శకత్వం వహించిన మొదటి చిత్రం ద్వితీయ ఉత్తమ చిత్రంగా, రెండవ చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారాలు అందుకున్నాయి. విశ్వనట చక్ర వర్తి, నట సార్వభౌమ, నటసింహ లాంటి బిరుదులు ఆయనను వరించాయి. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ ఉత్తమ నటుడి అవార్డు పొందిన గొప్ప నటుడాయన. ఇలా ఎన్నో మరపురాని చిత్రాలకు, పాత్రలకు ప్రాణం పోసిన ఎస్.వి.ఆర్.1974 జూలై 18న కన్నుమూశారు. ఎన్నో మహత్తర పాత్రలకు జీవం పోసిన ఎస్.వి. రంగా రావు తెలుగు గడ్డ మీద పుట్టడం తెలుగు నేల చేసుకున్న పుణ్య ఫలం. ఎస్. వి.ఆర్. మరణించినా కళామతల్లి ముద్దు బిడ్డగా ఆయన ఎప్పటికీ తెలుగు వారి గుండెల్లో బతికే ఉంటారు.

- దాసరి దుర్గా ప్రసాద్

# సంక్షేమ పథకాల లబ్దిదారులకు రుణాలు మంజూరుచేయాలి

## విద్యాధరపురంలో యూనియన్ బ్యాంక్‌ను ప్రారంభించిన కలెక్టర్ సృజన



**విజయవాడ పశ్చిమ, జూలై 17, (ఆంధ్రపత్రిక):** ఖాతాదారుల ఆధారాభిమానాలు పొందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. సృజన బ్యాంకు అధికారులకు సూచించారు. నగరంలోని విద్యాధరపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంకు బ్రాంచిని బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి సృజన జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మన జిల్లాలో 73 బ్రాంచ్ లు, విజయవాడ నగరంలో 40 బ్రాంచ్ శాఖల ద్వారా ఖాతాదారులకు సేవలను అందిస్తుందన్నారు. ఖాతాదారులకు నమ్మకం కలిగిస్తూ స్నేహ పూర్వకమైన వాతావరణంలో సేవలందించినప్పుడే బ్యాంకింగ్ రంగంలో పోటీతత్వాన్ని ఎదుర్కోగలుగుతామన్నారు. ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించినప్పుడే వారు బ్యాంకులకు చేరువ అవుతారన్నారు. ఔత్సాహికవంతులైన యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి రుణాలను మంజూరు చేసినట్లయితే వ్యాపారాన్ని మరింత విస్తృత పరిచి ఖాతాదారుల మన్ననలను పొందగలుగు తారని కలెక్టర్ సృజన అన్నారు. జాయింట్ కలెక్టర్ డా. పి. సంప త్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చెయ్యాలని, డిపాజిట్ల కోసం జన్ ధన్ ఖాతాలని మరింత పెంపొందించు కావాలని కోరారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ భాస్కర రావు మాట్లాడుతూ సమాజం లోని బడుగు వర్గాల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నా మన్నారు. తమ బ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు పారిశ్రామిక వేత్తలతో పాటు విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారుల అభిమానాన్ని పొంద డమే ప్రధాన ఎజెండాగా తమ బ్యాంకు అధికారులు సేవలందిస్తారన్నారు. స్వయం సహాయ సంఘాలకు గృహ నిర్మాణాల లబ్దిదారులకు, వ్యవసాయ, విద్య రుణాలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో విద్యాధర పురానికి చెందిన నాగ సునీతకు ఏడు లక్షల రూపాయల కార్ లోన్ అందజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ సీవీయన్ భాస్కర రావు, రీజనల్ హెడ్ మువ్వల శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్స్ హరీష్ బేతా, ఐఎస్ఎస్ మూర్తి, ఇతర బ్యాంక్ అధికారులు, సిబ్బంది మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

# ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠిని కలసిన మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, జులై 17 (ఆంధ్రపత్రిక):** గుంటూరు రేంజ్ నూతన ఐజీగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐపీఎస్ అధికారి సర్వశ్రేష్ఠ త్రిపాఠిని కలసి, శుభాకాంక్షలు తెలియజేశారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాధారణ బదిలీల్లో భాగం గా కీలకమైన గుంటూరు రేంజ్ ఐజీగా సమర్థుడైన అధికారిని నియమించడం మంచి పరిణామం గా భావిస్తున్నామన్నారు.

గుంటూరులోని ఐజీ కార్యాలయంలో కలిసిన ప్రత్తిపాటి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి కేవలం ఆయనను కలవడం కోసం మాత్రమే వచ్చామని అంతకు మించి ఏమీ ప్రత్యేకత లేదన్నారు. ఈ సందర్భంగానే పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలు, ఇతర అంశాలపైనా చర్చించినట్లు తెలిపారు.

# గుంటూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన యస్. సతీష్ కుమార్



**గుంటూరు, జులై 17( ఆంధ్రపత్రిక ):** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన జిల్లా ఎస్పీ గా యస్. సతీష్ కుమార్ ఐ.పి.ఎస్. బుధవారం స్థానిక పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా పోలీస్ కార్యాలయంలో సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం వేదపండితుల వేదమంత్రాలతో ఆశీర్వచనం, మరియు పోలీ సు కార్యాలయంలో వున్న శ్రీ వీర భద్ర స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గుంటూరు నగరంలో ఉన్న మసీదు, మరియు చర్చి లలో ప్రార్దనలు జరిపి దేవుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీలు సబ్ డివిజన్ అధికారులు, ఇన్స్పెక్టర్లు, యస్ ఐలు పాల్గొన్నారు.

# కట్టలేరు బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు (గంపలగూడెం) జూలై 17(ఆంధ్రపత్రిక):** గంపలగూడెం మండలం తోట మూల.. వినగడప గ్రామాల మధ్యలో ఉన్న కట్టలేరు బ్రిడ్జిని బుధవారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం జరిగేవరకు వరద పోటెత్తి ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడకుండా, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయంగా ఉన్న పైపులతో పాటు మరికొన్ని పైపులు వేసి వరద నీరు పోయే విధంగా తక్షణమే పనుల నిర్మాణం చేపట్టాలని ఏఈ అచ్యుత్ రావుకి ఆదేశాలు జారీ చేశారు.

కట్టలేరు బ్రిడ్జి నిర్మాణానికి ఎంత అవుతుందో ఎస్టిమేషన్ వేసి ఒక ప్రణాళికను ఏర్పాటు చేయాలని ఎస్ ఈ తో మాట్లాడి అలాగే అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించుకొని త్వరలోనే బ్రిడ్జి ఏర్పాటు జరుగుతుందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరు వీరాంజనేయ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు



**పొన్నూరు, జులై 17 (ఆంధ్రపత్రిక) :** తొలి ఏకాదశి పురస్కరించు కొని పొన్నూరు పట్టణం శ్రీ సహస్ర లింగే శ్వర స్వామి,శ్రీ వీరాంజ నే య స్వా మి దేవాలయం లోని భూదేవి సమేత మహావిష్ణువుకు అష్టోత్తర కలశాబిషేకం నిర్వహించారు. బుధ వారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వ ణాధికారి తుల్లి మిల్లి శ్రీనివాస్ తెలిపారు. శ్రీ దశావతార దేవాలయంలోని స్వామి వార్ల విగ్రహా లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్ర మంలో భక్తు లు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు.

# 22 నుంచి అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్

**బాపట్ల, జులై 17 (ఆంధ్రపత్రిక) :** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యావిధానం 2020 ప్రవేశపెట్టి 4 వ వార్షికోత్సవం సందర్భంగా జూలై 22 నుంచి 28 వరకు రాష్ట్రం లోని అన్ని పాఠశాలల్లో 'శిక్షా సప్తాహ్' కార్యక్రమాన్ని నిర్వహించాలని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు, కార్యక్రమ నోడల్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న ఈ వేడుకల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. జాతీయ నూతన విద్యా విధానం ప్రవేశపెట్టిన తర్వాత పరివర్తనాత్మక సంస్కరణలపై , దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి చేయడంలో నిబద్ధతను తెలియజేసే దిశగా ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు భాగస్వా మ్యం కావాలని కోరారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమం వారం రోజులు జరుగుతుంది. 22 ఉపాధ్యాయులు స్థానిక వనరులతో బోధన అభ్యసన సామాగ్రి తయారు చేసి ప్రదర్శించటం. 23 పునాది అభ్యసన, సంఖ్యాశాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడానికి సమాజ భాగస్వాములకు అవగాహన కల్పించడం. జూలై 24 క్రీడా దినోత్సవం- విద్యార్థులతో క్రీడలు, శారీరక సౌష్టవం ప్రాముఖ్యతను తెలియజేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించడం.

**25 సాంస్కృతిక దినోత్సవం:** విద్యార్థుల్లో భిన్నత్వం లో ఏకత్వం భావాన్ని పెంపొందించడానికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం. 26 సాంకేతిక నైపుణ్యాల దినోత్సవం స్కిల్ డిజిటల్ ఇనిషియేటివ్ డే గా నిర్వహించాలి.

ప్రస్తుత ఉద్యోగావకాశాల నేపథ్య ంలో అన్ని తరగతి గది అనుభవాలను మెరుగుపరచడానికి డిజిటల్ కార్యక్రమాలకు అవసరమయ్యే నూతన నైపుణ్యాల అవసరాన్ని గుర్తిం చడం. నైపుణ్య విద్య, సమర్థమైన పోటీతత్వ వర్క్ ఫోర్స్‌ను నిర్మిం చడం. విద్యలో సాంకేతికత దివస్. 27 పర్యావరణ పరిరక్షణ సంకల్ప యాత్ర కృత్యాలు పాఠశాలలో పోషణ దినోత్సవ నిర్వహణ. న్యూట్రి షన్ డే .పాఠశాలల్లో కొత్త ఎకో క్లబ్‌ల ఏర్పాటు, విద్యార్థులు, వారి తల్లులు, మాతృభూమి మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి అమ్మ పేరుతో అమ్మతో కలిసి మొక్కలు నాటి అమ్మకి అంకితం కార్యక్రమం కింద కనీసం 35 మొక్కలు తల్లి బిడ్డల తో కలిసి నాటించడం.

**28 సామాజిక భాగస్వామ్య దినోత్సవం:** విద్యార్థుల సామాజిక భావోద్వేగ శ్రేయస్సు కోసం స్థానిక ప్రజలు, తల్లిదండ్రుల కమిటీలు ,తల్లిదండ్రులు ఉపాధ్యాయ సంఘాలతో సహకారాన్ని పెంపొందించడం మరియు నైపుణ్యాభివృద్ధికి పర్యావరణ వ్యవస్థను అందించడం పుట్టిన రోజులు ప్రత్యేక సందర్భాలలో తిథి భోజనాలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం నిర్వహించాలి అన్నారు.

ఈ కార్యక్రమాలకు సంబంధించి కార్య నిర్వహణ, అమలు పరచే విధి విధానాలకు జిల్లా విద్యాశాఖాధికారులకు, సమ గ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్లను బాధ్యులుగా గుర్తిం చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శిక్షా సప్తహ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బీ.శ్రీనివాసరావు కోరారు.

# జ్వరాలు తగ్గు మొఖం పట్టే వరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాలు





**ఎ. కొండూరు జూలై 17 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా ఎ. కొండూరు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎ. కొండూరు,పాత కొండూరు గోపాలపురం, మాధవరం తదితర గ్రామాల్లో జ్వరాలు అధిక సంఖ్యలో నమోదవుతున్న దృష్ట్యా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని అధ్వర్యంలో బుధవారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు పర్యవేక్షణలో ఎ. కొండూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో రెపిడ్ రెస్పాన్స్ బృందం సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జ్వరాలు అదుపుకు తీసుకోవలసిన చర్యలు, డ్రై డే ఫ్రై డే కార్యక్రమం బలోపేతం చేయడం, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేయడం జరిగినది. తదుపరి ఎ.కొండూరు వైద్య శిబిరం సందర్శించి కేసులు వివరాలు,అందిన సేవలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఎ. కొండూరు వీధుల్లో నిర్వహిస్తున్న నీటి నిల్వలు నిర్మూలన కార్యక్రమాలు ఇంటి లోను,ఇంటి బయట కార్యక్రమం పర్యవేక్షించడం జరిగినది. ఆరోగ్య విద్య బోధించడం జరిగినది. అదే విధంగా పట్టణ మరియు గ్రామీణ ప్రాంత వైద్యాధికారులు తో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ ఇచ్చిన ఆదేశాల మేరకు డ్రై డే ఫ్రై డే కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది కి శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయడం ద్వారా డ్రై డే ఫ్రై డే కార్యక్రమం ద్వారా మెరుగైన ఫ తాలు సాధించవచ్చని తెలిపారు. ప్రతి రోజూ ఆరోగ్య బృందాలు ఎ. కొండూరు, పాత కొండూరు , గోపాలపురం ,మాధవరం టీం లు ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరం కేసులకు రక్త నమూనాలు సేకరించి చికిత్స చేయడం జరుగుతుంది. ఇదే సందర్భంలో ఇంటిలో మరియు ఇంటి చుట్టుప క్కల నీటి నిల్వలు లేకుండా చేయడం జరుగుతుంది. మరియు దోమ తెరలు వాడాలని,దోమ కాటుకి గురికాకుండా శరీరం అంతా కప్పే విధంగా దుస్తులు ధరించాలని,మస్కిటో క్వాయిల్స్ వాడాలి అని ఆరోగ్య విద్య భోధించడం జరుగుతుంది. మైక్ ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. వీధులలో బ్లీచింగ్ చల్లడం జరుగుతుంది. పారిశుద్ధ్య కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుంది. ఈ గ్రామాల్లో లార్వా కనుగొనడానికి 6 బృందాలు పనిచేయుచున్నవి.

అలో ఆయిల్ .నీటి నిల్వలలో చల్లడం జరుగుతుంది. ఎ. కొండూరు. పాత కొండూరు,మాధవరం గ్రామాలలో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. వైద్య శిబిరాలు నిర్వహణ కొనసాగుతుంది. పి. హెచ్. సిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంచడం జరిగినదని. అదే విధంగా 108 అంబులెన్స్ ప్రత్యేకంగా అందుబాటులో ఉంచడం జరిగినది. ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అమృత,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, ఏపిడిమియాలజిస్ట్ డా స్నేహ సమీర,ఈవో. పి .ఆర్. డి మరియు ఇన్చార్జి యం.పి.డి.ఓ శ్రీకృష్ణపరమాత్మ,వైద్యాధికారులు డా.కె.శ్రీనివాస్, డా.దివ్య,డా.పవన్,మరియు, పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు సబ్ యూనిట్ అధికారులుశ్రీ బాబువలీ, పర్యవేక్షకులు ఎం . బాలమురళీకృష్ణ మరియు ఏ.ఎన్.ఏంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు జ్వర పీడిత ప్రాంతాలన్నీ పరిశీలించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పడకేసిన పారిశుద్ధ్యన్ని పరిశీలించి తక్షణమే పారిశుద్ధ్య పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి తిరువూరు ఏఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి మాజీ ఎంపీపీ వాసం మునియ్య మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు లాయర్ కొత్తపల్లి ఆనంద స్వరూప్ బి. గోపిరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీసీపీడీసీల్ బిల్లు పేమెంట్ క్యూ అర్ కోడ్ కర పత్రాలు ఆవిష్కరణ



**బాపట్ల , జులై 17( ఆంధ్రపత్రిక ):** బాపట్ల సూర్యలంక రోడ్డు విద్యుత్ శాఖ కార్యాలయం నందు క్యూ అర్ కోడ్ కరపత్రాలను టౌన్ ఏఈ పెరుగు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ బీ ఐ మార్గదర్శకాలను అనుసరించి ఇకమీదట ఫోన్ పే, గూగుల్ పే ,పేటిఎం ఇతర యూ పీ ఐ యాప్స్ ద్వారా మీరు బిల్లులు చెల్లించుటకు మా ఏ పీ సీ పీ డీ సీ ఎల్ డిస్కమ్ పేరు కనిపించదు అన్నారు. కనుక మీరు విద్యుత్ వినియోగదారులు కన్స్యూమర్ యాప్ ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకుని లేదా మా డిస్కాంమ్ వెబ్ సైట్ https://apcpdcl.in/ నుంచి బిల్లులు చెల్లించవచ్చు. మా యాప్ లేదా మా డిస్కామ్ వెబ్ సైట్ లో బిల్లులు చెల్లించినప్పుడు మీరు మీ ఫోన్ పే,గూగుల్ పే,ఫోన్ పే పే టీ ఎం లేదా ఇతర యూ పీ ఐ ని వాడవచ్చు అన్నారు. అలాగే మీరు డె బిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వాల్ట్స్, క్యాష్ కార్డ్స్ కూడా వాడవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ బర్మా ప్రసాద్, ఎన్ శ్రీనివాసరావు, లైన్ మెన్స్ డి. సుబ్బారావు, ఏ. రఘు బాబు, రమేష్ బాబు, సుధాకర్ చౌదరి, ఆర్ కృష్ణ, సాంబశివరావు, జె డేవిడ్, వి సురేష్ బాబు, రత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ

## అబ్దుల్ కలాం విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో పంపిణీ



**విజయవాడ పశ్చిమ, జూలై 17, (ఆంధ్రపత్రిక):** మొహరం పండుగ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా కళ్ళజోళ్ళను అందజేసినట్లు అబ్దుల్ కలాం విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ఆయూబ్ ఖాన్ చెప్పారు. బుధవారం సాయంత్రం వన్ టౌన్ లోని రాయల్ ఆర్టికల్స్ ప్రాంగణంలో 100 మంది విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి తమ సంఘం తరపున కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ జిల్లాలో దాదాపు 15 వేల మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని చెప్పారు. కంటి చూపు దెబ్బతిన్న నిరుపేదలు డబ్బులేక కంటి పరీక్షలు చేయించుకోలేక అలాగే కళ్ళజోళ్ళు వేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దాన్ని గమనించి తమ వంతు సహాయ సహకారాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ రావెళ్ళ రాజ్ కుమార్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు, నిరుపేదలకు అబ్దుల్ కలాం అసోసియేషన్ తరపున అందజేస్తున్న సేవలను ప్రశంసించారు. తమ వంతు సహకారం అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో షఫీ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రదాత కొలికపూడి

## పేద విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు జూలై 17 (ఆంధ్రపత్రిక):** నిరుపేద కుటుంబంలో పుట్టి చదువుకోవటానికి ఆర్థికస్తోమత లేకపోయినా తల్లిదండ్రులు తమ బిడ్డలు ప్రయోజకులు అవ్వాలని ఎంతో కష్టపడి బీటెక్ చదివిస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదువే పేదరికం నుండి బయటపడవేస్తుంది" అనే నినాదంతో బీటెక్ చదువుతున్న యువతకు భరోసాకల్పించేం దుకు తన సొంత నిధులతో ల్యాప్ టాప్ లు అందిస్తూ గొప్ప మనస్సు చాటుకుంటున్న తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గంపలగూడె మండలంలోని ఊటుకూరు ఎ.కొండూరు మండలంలోని, రేపూడిలో అలాగే తిరువూరు మండలం చిట్టేలలో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ల్యాప్టాప్ లను బుధవారం అందజేసినఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని తద్వారా ఉద్యోగాలు పొంది తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి లాయర్ కొత్తపల్లి ఆనంద స్వరూప్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శివరామకృష్ణ క్షేత్ర పునర్నిర్మాణానికి లక్షా వెయ్యి నూట పదహారు రూపాయల విరాళం



**కోదూరు, జూలై 17 (ఆంధ్రపత్రిక):** కోదూరు మండలం ఉల్లిపాలెం గ్రామ వాస్తవ్యులు.. శ్రీ గుడిసేవ సూర్య నారాయణలి ( మాజీ DC అధ్యక్షులు ) - వెంకటేశ్వరమ్మ (మాజీ సర్పంచ్) దంపతులు, వారి కొడుకు - కోడలు గుడిసేవ శ్రీధర్ బాబు - జ్యోతి దంపతులు. చి" ... వాగ రాజు,చి" సూర్య ఫణి.. లు రూ. 1,01,116/- విరాళాన్ని కమి టీ వారికి అందజేశారు.

కోదూరు లోని శివరామకృష్ణ క్షేత్రం పునర్ని ర్మాణంలో భాగంగా... భారీ బడ్జెట్ తో పూర్తి గ్రానైట్ తో నిర్మిస్తున్న శివరామకృష్ణ క్షేత్రానికి శ్రీ గుడిసేవ సూర్య నారాయణ గారి కుటు ంబ సభ్యులు లక్షా వెయ్యి నూట పదహారు రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పండుగ



**ఆగిరిపల్లి ,జూలై 17, (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలంలో ఈరోజు తొలి ఏకాదశి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆగిరిపల్లి లోని స్థానిక వ్యాఘ్ర లక్ష్మి నృసింహ స్వామివారిని పండుగ సంద`ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ క్షేత్రంలో ఈరోజు స్వయం వ్యక్త శోభనా చల, వ్యాఘ్ర లక్ష్మి నృసింహ (ఎగువ దిగువ సన్నిధి)స్వామి వార్లకు వేకువ ఝామునే పంచామృతం స్నపన, విశేష అలంకరణ, అనంతరం అర్చకులు (వేదాంతం శేషుబాబు, గుడుపుటీ అనంతకృష్ణ) చే తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఆగిరిపల్లి లోని కోదండ రామాలయంలోను, శ్రీ రామ మందిర ంలోను స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. నెక్కలం గొల్లగూడెం అడ్డ రోడ్డు గల శ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈరోజు పండుగ సందర్భంగా భక్తులు షుమారు 4000 వేల మంది హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈరోజు స్వామివారికి ఉదయమే మంగళహారతి, అర్చన, విశేష అలంకరణ అనంతరం తీర్థ ,బహుళ ప్రసాద వినియోగం జరిగింది.

# రైతు ఆదాయం పెంపుకు కృషి





- ప్రకృతివ్యవసాయాన్నిప్రోత్సహిస్తాం
- సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దిగుబడి పెంపుకు చర్యలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతుకు చేరువ చేస్తాం
- భూసారం పెంపుకు ప్రాధాన్యత
- నాపై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెం నాయుడు అధికారులకు ధన్యవాదాలు

కమీషనర్ ఎస్.ఢిల్లీరావు

**అమరావతి,జులై 17(ఆంధ్రప్రత్రిక):** శతాబ్దాల కాలం నుంచి అన్న పూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల ఆదాయం పెంపే లక్ష్యమని నూతనంగా వ్యవసాయ శాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. డిల్లీరావు అన్నారు. మంగళగిరిలోని వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయంలో వేద పండితుల పూర్ణకుంభ స్వాగతంతో కార్యాలయంలోకి కార్యాలయ ఉద్యోగులు ఆహ్వానించారు. అనంతరం కార్యాలయంలో విధులకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేసి భాద్యతలు స్వీకరించిన అనంతరం మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ రైతు ప్రయోజనాల కోసం వ్యవసాయ శాఖ తీసుకోనున్న చర్యలను వివరించారు. విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి ఎక్కడెక్కడ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే పరిస్థితులు ఉన్నాయో లాభ నష్టాలను బేరీజు వేసుకొని రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా అమలు చేస్తామన్నా రు. ముఖ్యంగా పెట్టుబడి వ్యయం తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పెంచేందుకు అవసరమైన కార్యాచరణను అమలు చేస్తామన్నారు. ఇటీవల ప్రకృతి వ్యవసాయంలో మన రాష్ట్రానికి లభించిన అంతర్జాతీయ పురస్కారం "గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యుమానిటీ" స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభించేలా రైతులను సిద్ధం చేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రధానంగా రసాయనాల వినియోగం ద్వారా తగ్గుతున్న భూసారం వల్ల నష్టపోతున్న రైతులలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తుందన్నారు. రైతులు పండిస్తున్న ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు, రైతులు మరింత ఎక్కువ దిగుబడి సాధించేందుకు అవసరమైన చర్యలు కూడా చేపట్టనున్నట్లు వివరించారు. వ్యవసాయంలో మాస్టర్స్ డిగ్రీ చేసిన తనపై నమ్మకంతో వ్యవసాయ శాఖను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చన్నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని రైతు చెంతకు చేరేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగు శాతంగా ఉన్న రాష్ట్ర వ్యవసాయ వృద్ధిరేటును కనీసం ఇంకొక్క శాతమైనా పెరిగేందుకు తమ శాఖ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తారని చెప్పారు. నకిలీ ఎరువులు పురుగు మందులు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతామని నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. క్రిమిసంహారక మందుల వినియోగంలో కూడా వ్యవసాయ శాఖ రైతులలో చైతన్యం పెంచేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులకు శిక్షణ ఇస్తామన్నారు. అన్ని రంగాలపై ఎంతో అవగాహన ఉన్న ముఖ్యమంత్రి లక్ష్యాల మేరకు వ్యవసాయ శాఖను అన్నిరంగాల కంటే ముందు ఉండేలా అవసరమైన ప్రణాళికతో తమ శాఖ ఉద్యోగులతో కలిసి సమిష్టి బాధ్యతతో తన ప్రత్యేకత చాటుకుంటానని తెలిపారు. పుస్తకాల ద్వారా నేర్చుకున్న వ్యవసాయ విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రంలోని రైతుల జీవితాలలో మరింత మార్పు తెచ్చేలా శాఖ పనితీరు ఉంటుందన్నారు. దేశానికి రైతే వెన్నె ముక అనే సూత్రానికి త్రికరణ శుద్ధిగా తాను నమ్ముతానన్నారు.

అనంతరంచిర్రావూరు గ్రామానికి చెందిన పోకల పాములు, వీరిశెట్టి శివయ్య, శ్రీనివాసరావు, చిన్న వడ్లపూడి గ్రామానికి చెందిన గూడూరు గోపాలరావు, రాయంకుల వెంకటేశ్వ రరావు, వలివేటి జగన్మోహన్ రావులను కమీషనర్ ఢిల్లీరావు సన్మానించారు. కార్యక్రమంలో శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి వి స్వర్ణ జయలక్ష్మి, రాష్ట్ర వ్యవసాయ విస్తరణ మరియు శిక్షణ కేంద్రం డైరెక్టర్ బి. ప్రసాద్, ఆత్మ డైరెక్టర్ వివి విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ వి. శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. బాలసుబ్రమ ణ్యం, జె. జగ్గారావు, జిల్లా వ్యవసాయ అధికారులు ఎస్. నాగమణె మ్మ వెంకటేశ్వర్లు విజయ భారతి బాల భాస్కర్ ఎ౦ఎ సంఘం కార్యదర్శి ప్రవీణ్ పలువురు అధికారులు సిబ్బంది కమీషనర్ ఢిల్లీరావు కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంజనీరింగ్ తొలి విడతలో 1,17,136 సీట్లు భర్తీ

- సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ నవ్య
- జులై 19 నుండి ప్రారంభం కానున్న తరగతులు
- మలివిడత కోసం మిగిలి ఉన్న సీట్లు 19,524
- తదుపరి దశలో క్రీడా, ఎన్ సిసి కోటా సీట్ల భర్తీ



**విజయవాడ,జులై 17(ఆంధ్రపత్రిక):** ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈఎపిసెట్ 2024 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం తొలివిడత సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాల కురాలు, ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. విధ్యార్ధులు జులై 22వ తేదీ లోపు తమకు నిర్దేశించిన కళాశాలల్లో ఆన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తి చేయవలసి ఉందన్నారు. అయితే జులై 19 నుండే తరగతులు ప్రారంభం అవుతాయని వివరించారు. అర్హత పొందిన 1,86,031 మందిలో తొలి విడత కౌన్సిలింగ్ కోసం 1,28,619 మంది విద్యార్ధులు నమోదు చేసుకోగా, ధృవీకరణ పత్రాల తనిఖీ అనంతరం 1,28,065 మంది అర్హత సాధించారన్నారు. కోర్సుల ఎంపికలను 1,26,608 మంది పూర్తి చేసుకోగా, 44,69,203 ఎంపికలు నమోదు అయ్యాయని కన్వీనర్ పేర్కొన్నారు. కన్వీనర్ కోటా కింద 24 విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలల్లో 6877 సీట్లు ఉండగా, 6189 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 212 ప్రవేటు కళాశాలల్లో 1,21,951 సీట్లు ఉండగా, 1,03,247 భర్తీ అయ్యాయని, 9 ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 7832 సీట్లు ఉండగా, 7700 సీట్లు భర్తీ చేసామని తెలిపారు. మొత్తంగా 245 కళాశాలల్లో 1,36,660 సీట్లు ఉండగా, 1,17,136 సీట్లు భర్తీ అయ్యాయని, 19,524 సీట్లు మలివిడత కోసం ఉన్నాయని డాక్టర్ నవ్య వివరించారు. ఎన్ సిసి సంచాలకులు, శాఫ్ ఎండి నుండి తుది మెరిట్ జాబితా రానందున క్రీడా కోటా, ఎన్ సిసి కోటా సీట్లను భర్తీ చేయలేదని తదుపరి దశలో వీటిని భర్తీ చేస్తామని కన్వీనర్ స్పష్టం చేసారు.

# ఫిల్మ్ మేకింగ్, ఫోటోగ్రఫీలో కెనాన్ తదుపరి తరం ఆవిష్కరణలు




**విజయవాడ,జులై 17(ఆంధ్రపత్రిక):** డిజిటల్ ఇమేజింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామి సంస్థ కెనాన్ ఇండియా, నేడు తన ఈవోఎస్ ఆర్ సిరీస్‌కి ఈవోఎస్ ఆర్1, ఈవోఎస్ ఆర్5 మార్క్ 2 అనే రెండు ప్రత్యేక జోడింపులను ఆవిష్కరించింది. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ విభాగంలో మార్గదర్శకులుగా, కెనాన్ మళ్లీ పరిశ్రమలో విప్లవాత్మ క మార్పులు తీసుకు వచ్చేందుకు, తన తదుపరి తరం తెలివైన ఫీచర్లు, నాణ్యత, వేగం, సౌలభ్యంతో వినియోగదారుని అంచనాలను అధిగ మించేందుకు సిద్ధంగా ఉంది. ఈవోఎస్ ఆర్1 అనేది మీడియా, వీడి యో ప్రొడక్షన్ డిపార్ట్మెంట్లతో పాటు తీవ్రమైన షూటింగ్ పరిస్థితుల్లోనూ నిర్ణయాత్మక క్షణాన్ని క్యాప్చర్ చేయాల్సిన యాక్షన్ జానర్ ఫోటోగ్రాఫర్లను లక్ష్యంగా చేసుకుని కంపెనీ విడుదల చేసిన మొదటి ఫ్లాగ్షిప్ ఈవోఎస్ ఆర్1 సిస్టమ్ కెమెరా. ఈవోఎస్ ఆర్5 మార్క్ 2, పూర్తి ఫ్రేమ్ మిర్రర్ లెస్ కెమెరా కాగా, ఇది ఈవోఎస్ ఆర్5ని అధిగమిస్తూ, అధిక పనితీరుతో కొత్త 45 మెగాపిక్సెల్ బ్యాక్ ఇల్యూమినేటెడ్ స్టాక్ సీఎంఓఎస్ సెన్సార్, యాక్సిలరేటెడ్ క్యాప్చర్ ఇమేజ్ ప్రాసెసర్ సిస్టమ్ వంటి అద్భుతమైన ఫీచర్లను కలిగి ఉంటుంది. అదనంగా, ఇది ఐ కంట్రోల్ ఏఎఫ్, సినిమా ఈఓఎస్ ఫీచర్లు వంటి అప్గ్రేడ్లను కలిగి ఉంది. కెనాన్కు చెందిన అత్యుత్తమ 5 సిరీస్ ను ఈవోఎస్ సిస్టమ్ నుంచి తదుపరి తరానికి తీసుకువెళుతుంది. ఈ కార్యాచరణలు ఈవోఎస్ ఆర్5 మార్క్ 2ని ఫోటో, సినిమా నిపుణుల కోసం నిజమైన ఆల్ రౌండర్ కెమెరాగా మారుస్తాయి.

# సాధ్యమైనంత త్వరలో రాష్ట్రం ఆర్థికకష్టాల నుంచి బయటపడాలి

ఏకాదశి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామికి ప్రత్తిపాటి పూజలు





**చిలకలూరిపేట జులై -17 (ఆంధ్రప్రత్రిక):** రాష్ట్రం ఆర్థిక అగాథం నుంచి బయటపడాలని విశిష్ఠ తొలి ఏకాదశి పూజల సందర్భంగా ఆ విష్ణు మూర్తిని వేడుకున్నట్లు తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రానికి శాపంగా మారిన వైకాపా పాపాల నుంచి విముక్తి లభించాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సంపదలతో నిండాలని ఆ దేవుడిని కోరుకు న్నానన్నారు. ఆ చల్లని కృపతో రాష్ట్రం ఆర్థిక కష్టాలు తీరి, అభివృద్ధి పరుగులు తీయాలని. ప్రజ లందరికి ఆనందం, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు చెప్పారాయన. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రం అయిన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని ప్రత్తిపాటి పుల్లారావు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపం డితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కొండ దిగువన ఉన్న కాకతీయ సత్రంలో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, కూటమి ప్రభుత్వంపై మెండుగా ఉండాలన్నదే అందరి ఆకాంక్ష అన్నారు. ధర్మం పాటించే, గౌరవించే పాలనలో తప్పకుండా కోరిన కోరికలు తీరతాయనే నమ్మకంతో ఉన్నామన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం, బ్రాండ్ ఏపీ బలోపేతం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టే ప్రతిపని విజయవంతం కావాలని ప్రత్యేకంగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఐరాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు



**ఐరాల, జులై17 ఆంధ్రపత్రిక:** ఐరాల మండలం పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిశర ప్రాంతాలు, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కొత్త చట్టాలను ప్రతి పోలీస్ స్టేషన్ నందు అమలు పరచాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి. డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174, సిఆర్. పి.సి.తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్య మైన కేసులు మరియు పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీ మరియు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హోటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి మరియు పగల బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు.శ్రీనివాసులు, ఐరాల ఎస్.ఐ. రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకలవ్యుని జయంతి ఉత్సవాలు

ఆనాడు ఏకలవ్యున్ని అణచివేశారు ఈనాడు గిరిజనులను వైసిపి జగన్మోహన్ రెడ్డి అనుచరులు అఘాయిత్యాలు చేశారు. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ మాజీ కమిషన్ సభ్యులు



**విజయవాడ,జులై 17(ఆంధ్రపత్రిక):** గిరిజనులకు ఆరాధ్య దైవమైన ఏకలవ్యుని జన్మదినం ప్రతి ఏటా తొలి ఏకాదశి రోజున జరుపుకోవడం సాంప్రదాయం అందులో భాగంగా విజయవాడ సింగినగర్ ప్రాంతంలో జరిగిన ఏకలవ్య జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా కొండారెడ్డి నరహరి వరప్రసాద్ మాజీ కమిషన్ సభ్యులు తెలుగుదేశం పార్టీ విభాగం సభ్యులు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో 108 నియోజకవర్గలలో ఏకలవ్యుని విగ్రహాలకు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఏకలవ్యుడు ఏకాగ్రత, పట్టుదల,గురుభక్తి కలిగిన మహనీయుడు.ఏకలవ్యుడు గిరిజనుల కు మూల పురుషుడు.సమాజంలో ఏకలవ్యుని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్తున్న గిరిజన సోదరులందరికీ శుభాకాంక్షలు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి అనుచరులు, ప్రజా ప్రతినిధులు గిరిజనులపై దాడులు ట్రాక్టర్లతో గిరిజన మహిళలను తొక్కించడం వారి భూములను లాక్కోవడం ఉన్నత విద్యా అభ్యసించి ఉద్యోగం చేస్తున్న వారిని ప్రలోభాలు పెట్టి వారి కుటుంబాలలో కలహాలు పెట్టి వారి కాపురాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. గిరిజన మహిళలను ఆట బొమ్మలుగా చూస్తున్నారు త్వరలో వైసీపీ నేతలకు తగిన గుణపాఠం జరుగుతుంది నారా చంద్రబాబు నాయుడు పాలనలో గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎంతో అభివృద్ధి చెందారు తిరిగి చంద్రబాబు నాయుడు గారిని గిరిజను లంతా 175 నియోజకవర్గాలలో 90% శాతం గిరిజన ఓట్లు వేసి ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనత గిరిజనులదే అమాయకమైన గిరిజనులకు తెలుగుదేశం పార్టీనే అండా. కృష్ణ, ఉభయగోదావరి జిల్లాలలో జయంతి ఉత్సవాల్లో సంఘ నాయకులు గోవిందు రామ కృష్ణ,బండి రాజేష్,విభాగం నాయకులు గరిక రాజేశ్వరి శ్రీరామ అజయ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం(361/2020), రమణ బాబు పాల్గొన్నారు.

# ప్రత్యేక నిధులతో సమస్యలన్ని పరిష్కరిస్తాం

- డివిజన్లో విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం ఏర్పాటు చేస్తాం
- 3వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ,జులై 17(ఆంధ్రప్రత్రిక):**తూర్పు నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించుకుని సమస్యలను పరిష్కరిస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.బుధవారం ఉదయం 3వ డివిజన్ కరెన్సీ నగర్ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి డ్రైనేజీలు, సైడ్ కాలువలను పరిశీలించారు. తదుపరి స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ 2014-19 సంవత్సరంలో కేంద్రం నగరానికి ఇచ్చిన రూ.450 కోట్ల స్ట్రామ్ వాటర్ నిధులతో ఈ డివిజన్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి కృషి చేశామన్నారు. ఆ ఐదు సంవత్సరాల కాలంలో కొన్ని ప్రాంతాల్లో డ్రైయిన్ నిర్మాణాలు కూడా పూర్తి చేశామని చెప్పారు. అప్పటి కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు విజయవాడ నగరంపై ఉన్న అభిమానంతో ఆ నిధులను మంజూరు చేయించారని అన్నారు. గుంటతిప్ప డ్రైయిన్ మరమ్మతుకు రూ.7 కోట్లు కేటాయించామని చెప్పారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం స్ట్రామ్ వాటర్ నిధులను ఉపయోగించకపోవడంతో ఆ పనులు ఎక్కడిక్కడ నిలిచిపోయాయని అన్నారు. దీనివల్ల కొద్ది పాటి వర్షానికే ఈ ప్రాంతంలో వర్షం నీరు రోడ్లపైకి చేరి నిల్వ ఉంటున్నాయన్నారు. ఇప్పుడు మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో కేంద్రం నుంచి స్ట్రామ్ వాటర్ పథకంలో భాగంగా నిధులను తెప్పించి నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలో అభివృద్ధిలో భాగంగా ఇక్కడ ప్రత్యేకంగా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేశామని, అందులోనే ఈఆర్ఓ విభాగం కూడా ఉందన్నారు. ఈ విద్యుత్ సబ్ స్టేసన్లో విద్యుత్ బిల్లులు వసూలు కేంద్రంను ఏర్పాటు చేయాల్సిందిగా స్థానికులు కోరారని, ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారన్నారు. అతి త్వరలోనే ఇక్కడ విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం సేవలు ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ డివిజన్లో పర్యటించినప్పుడు స్థానికులు తెలియజేసిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళామని అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. బల్లెం వారి వీధి, టవర్లైన్ రోడ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన ప్రత్యేక నిధులతోనే అభివృద్ధి చేశామని, ఇప్పుడు కూడా అవసరమైతే ఈ డివిజన్ లోని ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి నిధులు మంజూరు చేయించుకుని సమస్యలను పరిష్కరిస్తామని గద్దె రామమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, తాడి బాబురావు, గుత్తికొండ కృష్ణమోహన్, గుత్తికొండ మోహనరావు, యలమంచిలి పండు, గుణమాల రాజేఖర్, ఈశ్వర్ పేరేపి, ఈశ్వరరావు, ఇ.ఇ. సామ్రాజ్యం, రత్నం నాగేశ్వరరావు, వంగల కృష్ణప్రసాద్, మురళీ కృష్ణ, రాజోని ప్రసాద్, భాస్కర్, గోలి రవిచంద్ర, చింత శ్రీనివాస్, రత్నం రమేష్, గోలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రత్తిపాటిని సత్కరించిన చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ఉద్యోగ సంఘాలు




**చిలకలూరిపేట జులై -17 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులను మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి స్థాయిలో నమ్మించి మోసం చేసిన వ్యక్తి మరొకరు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అంతకు ముందు వరకు ప్రగతిరథ చక్రాలుగా ఉన్న ఆర్టీసీ జగన్ దెబ్బతో రోడ్డున పడే దుస్థితి దాపురించిందని, కార్మికుల సంక్షేమాన్ని పూర్తి విస్మరించారన్నారు. విలీనం పేరిట కూడా ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాలను కాలరాసి వారు కోలుకోలేని విధంగా దెబ్బ తీసిన దుర్మార్గుడు జగన్అని మండిపడ్డారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ఉద్యోగ సంఘాలు బుధవారం ప్రత్తిపాటి పుల్లారావును ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే స్పందించారని ఆయనకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. భారీ గజమాలతో పాటు శాలువతో ప్రత్తిపాటిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ఆర్టీసీకి నూతన జవసత్వాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందన్నారు. కొత్తబస్సులు, సర్వీసుల పెంపు, కార్మికుల ప్రయోజ నాల పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ప్రణాళికలతో ఉన్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీకి మరింత ఆదరణ, ఆదాయం రెండు పెరుగుతాయన్నారు. 2019 ఎన్నికల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ పేరుకి చేసినా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని ప్రయోజనాలు కల్పించలేదు సరికదా ఆర్టీసీలో ఉన్నప్పుడు దక్కిన అనేక సదుపాయాలనూ కోసేశారు, బకాయిలనూ చెల్లించలేదన్నారు. విలీనం జరిగి ఏళ్లు గడుస్తున్నా వారికి ఏ పింఛను ఇస్తారో చెప్పలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఆ సమస్యలన్నీ పరిష్కరించాల్సి ఉందన్నారు.

# నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని అందించేందుకు సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేయాలి

## విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై శాఖాపరమైన చర్యలు : గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ






**గుంటూరు : జులై 17( ఆంధ్రపత్రిక ):** గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని ప్రజలకు అందించేందుకు వీక్లీ స్పెషల్ శానిటేషన్ యాక్షన్ ప్లాన్ మేరకు సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని డిఆర్సీ హాల్లో నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు ప్రణాళికాబద్ధంగా జరిగేందుకు జిఎంసి ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సూపర్వైజరి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సాదారణంగా ప్రజలు మెరుగైన పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాని అధికంగా కోరుకుంటారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించడం కనీస భాధ్యత అని అన్నారు. గుంటూరు నగరంలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా పై ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని సాధించేందుకు ప్రతి డివిజన్ లో వీక్లీ వర్క్ ప్లాన్ ఉండాలని, సదరు ప్లాన్ ని ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు కూడా అందించాలన్నారు. వీక్లీ ప్లాన్ మేరకు పక్కాగా పనులు జరిగేలా సూపర్వైజరీ అధికారులు పర్యవేక్షణ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్ల మీద వ్యర్ధాలు ఉండడానికి వీలు లేదని, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగ అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఫిర్యాదులు వస్తే ఇరు విభాగాల అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అవుట్ ఫాల్ డ్రైన్లలో పూడిక తీత పనులు జరుగుతున్నప్పటికీ అంతర్గత వీధుల్లోని డ్రైన్లలో పూడికతీత జరగడం లేదని, ఫలితంగా వర్షాలకు డ్రైన్ ఓవర్ ఫ్లో జరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇక నుండి ప్రతి రోజు మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ ద్వారా అంతర్గత డ్రైన్లు శుభ్రం చేసేలా సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యాంటీ మలేరియా యాక్టివిటి చేపట్టాలని, ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇచ్చి బోర్డ్ లను పెట్టాలన్నారు.

ప్రకాశం బ్యారేజ్ లో నీరు సమృద్ధిగా ఉందని, నగరంలో నీటి సరఫరాని క్రమబద్ధీకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని ప్రాంతాలకు అధికంగా, మరికొన్ని ప్రాంతాలకు కనీసం త్రాగడానికి నీరు ఇవ్వలేక పోవడం సరికాదన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని పైప్ లైన్ లు ఎక్కడైనా డ్రైన్ లో ఉంటే వెంటనే షిఫ్ట్ చేయాలని, ప్రజల నుండి అందే ఫిర్యాదులు వేగంగా పరిష్కారం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ తమకు ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారం కోసం అధికారులను పిలిస్తే వెళ్లాలని తెలిపారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వీక్లీ యాక్షన్ ప్లాన్ సిద్దం చేసి, ప్లాన్ మేరకు పారిశుధ్య పనులు చేపడతామన్నారు. ఇప్పటికే 16 మంది సీనియర్ అధికారులను పారిశుధ్య పర్యవేక్షణకు విధులు కేటాయించామని, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో నిర్మాణం పెండింగ్ లో ఉన్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల (జిటిఎస్) నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. వీధి వ్యాపారులు తప్పనిసరిగా వ్యర్ధాలను జిఎంసి నుండి కేటాయించిన వాహనంకే వ్యర్ధాలు ఇవ్వాలని, రోడ్ల మీద, కాల్వల దగ్గర వేస్తె భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామన్నారు. నగరంలో కమర్షియల్ సంస్థల నుండి వ్యర్ధాల సేకరణకు వెంటనే టెండర్ పిలవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో చెత్త తరలించడంలో వాహనాల సమస్య ఉండకూడదని, ఉదయం 6 గంటల కల్లా వాహనాలు షెడ్ నుండి కేటాయించిన వార్డ్ లకు వెళ్లాలన్నారు. వాహనాల వివరాలపై ప్రతి రోజు వెహికిల్ షెడ్ ఈఈ, ఎంహెచ్ఓ తమకు నివేదిక ఇవ్వాలన్నారు. డ్రైన్ల మీద ఉన్న ఆక్రమణలను, ర్యాంప్ లను పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించాలని, పూడిక తీసిన వెంటనే కుప్పలు అక్కడే ఉండకుండా తరలించాలన్నారు. స్పెషల్ అధికారులు ప్రతి రోజు తమ క్షేత్ర స్థాయి పరిశీలన నివేదిక ఇవ్వాలన్నారు.

అలాగే నగరంలో డ్రైన్ ను క్రాస్ చేస్తున్న లేదా సమాంతరంగా వెళు తున్న త్రాగునీటి పైప్ లైన్ లను ఇప్పటికే పలు ప్రాంతాల్లో మార్చామని, ఇంకా ఎక్కడైనా గుర్తిస్తే వాటిని యుద్దప్రాతిపదికన మార్చడానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైన అనుమతులు తక్షణం ఇస్తామని తెలిపారు. వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ (ఏబిసి) ఆపరేషన్లు చేస్తున్నామని, సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. రిజర్వాయర్ పరిధిలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా స్థానికంగా ఏఈలు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పారిశుధ్య సమస్యలు, పరిష్కారాలకు అభిప్రాయాలను సూపర్వైజరీ అధికారుల వారీగా తెలుసుకున్నారు. సమావేశంలో ఎస్ఈ శ్యాం ప్రసాద్, ఏంహెచ్ఓ మధుసూదన్, ఏడీహెచ్ రామారావు, డిసిపి శ్రీనివాస్, ఏసిపి మురళి, ఈఈలు ఎస్.ఎస్.లు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకలవ్యుని ఆదర్శంగా తీసుకోవాలి

## తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



**గుంటూరు, జులై 17( ఆంధ్రపత్రిక ) :** ఏకలవ్య జయంతి పురస్కరించుకొని గుంటూరు నాజ్ సెంటర్ లోని ఏకలవ్య విగహానికి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గుంటూరు నగర ప్రజలందకి తొలి ఏకాదశి పర్వదినం సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసారు. గురు భక్తి చాటే విషయం లో విద్యార్థులు ఏకలవ్యుడ్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గురు భక్తితో ఏకలవ్యుడు తన బోటనీ వెలును ఎలా అయితే ఇచ్చాడో అలానే విద్యను కానీ వృత్తిని కానీ నేర్పించే గురువుల పట్ల అంకిత భావంతో ఉండాలి అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు కూడా కృతజ్ఞత భావాన్ని పెంపొందించేందుకు అడుగులు వేయాలని విద్య నేర్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోకుండా వారిని గౌరవించడం బాధ్యతగా భావించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గారితో పాటు వార్డ్ కార్పొరేటర్ సమత, గుంటూరు ఏకలవ్య సంఘం నాయకులు, తూర్పు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణం పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

## స్థానికగ్రామ సర్పంచ్ పరసా వెంకటస్వామి



**కలిదిండి ,జులై 17( ఆంధ్రపత్రిక):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం ఎస్ ఆర్ పి అగ్రహారం గ్రామపంచాయతీలో, ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలతో కలిసి, స్థానిక గ్రామ సర్పంచ్ పరస వెంకటస్వామి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి,, వెంకటాపురం గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు కలిసి కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ పరసా వెంకటస్వామి, మరియు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గూడవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పెరుగుతున్న పారిశ్రామీకరణ యాంత్రిక విధానాల వల్ల మన చుట్టూ ఉండే పర్యావరణం రోజురోజుకీ నాశనం అయ్యి కాలుష్యం కోరల్లో చిక్కుకుని, విల విల లాడుతోంది ఇదేనా మనం మన భవితరాలకు ఇచ్చే కానుక కూలర్లో నీళ్లు పోయటం ఏసీలతో కరెంట్ బిల్లులు పెంచడం కాదు, ప్రతి ఒక వ్యక్తి తమ పేరు మీద ఒక మొక్కను నాటి, దానికి నీళ్లు పోయటం, సంరక్షించడం తద్వారా పకృతిని కాపాడటం ప్రజలు అలవాటు చేసుకోవాలి అంటూ సర్పంచ్ పరసా వెంకటస్వామి ఉపాధి హామీ కూలీలను కోరారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గూడవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం అనే బృహత్తర కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, జీవన వైవిధ్యాన్ని కాపాడువచ్చని, పుట్టినరోజు శుభకార్యాలు సహా ఎలాంటి కారణం అయినా అందుకు గుర్తుగా ఒక మొక్కను నాటే కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు అలవాటు చేసుకోవాలని, అలాగే పచ్చదనం పరిశుభ్రం కి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ పరసా వెంకటస్వామి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వెంకటాపురం గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు, ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ భోగేశ్వరరావు, దేశి నాగబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ఉచిత ఇసుక విధానం అమలు

## ప్రజల అవసరాల మేరకు ఇసుక అందుబాటులో ఉంది: డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్



**నూజివీడు ,జులై 17( ఆంధ్రపత్రిక):** ప్రజల కోసమే ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుందని దళారీ వ్యవస్థ లేకుండా ప్రజలు నేరుగా ఇసుక డిపో నుంచి ఉచితంగా ఇసుకను కొనుగోలు చేయవచ్చని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి మరియు జిల్లా స్థాయి సాండ్ కమిటీ సభ్యులు తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. ప్రజాప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉంగుటూరు మండలం, చేబ్రోలు ఇసుక డిపోని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుపై మాట్లాడారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబు దారీ తనంతో జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తుంద ని అన్నారు. ప్రజలు నేరుగా ఇసుక డిపోలకు వచ్చి రోజుకు 20 టన్నుల ఇసుకను ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ఇసుకను పొందవచ్చని అన్నారు. ప్రభుత్వ విధానం ద్వారా ఇసుక అమ్మకాలలో జరుగుతున్నా అక్రమాలు, దళారీ వ్యవస్థ కనుమరుగు అయ్యాయని అన్నారు. జిల్లాలోని ఉంగుటూరు మండలం చేబ్రోలు, కుక్కునూరు మండలం వింజరం , ఇబ్రహీంపేట స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. చట్టబద్ధమైన పన్నులు మరియు లెవీలతో పాటు కార్యకలాపాల ఖర్చు మాత్రమే వినియోగదారుల నుండి వసూలు చేయబడుతుందన్నారు. చేబ్రోలు (ఉంగుటూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు 538 రూపాయలు, వింజరం (కుక్కునూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు 362 రూపాయలు ,ఇబ్రహీంపేట (కుక్కునూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద 210 రూపాయలు చొప్పున ఛార్జీలుగా జిల్లా స్థాయి సాండ్ కమిటీ (డి.ఎల్.యస్.సి) నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు తదితరాల అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని మైన్స్ అండ్ జియాలజీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, రవాణా, పోలీస్ తదితర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ వెట్రిసెల్వి ఏర్పాటు చేసారని ఇసుక అక్రమాలు జరుగుతే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమంగా ఇసుక రవాణా జరుగుతే 10 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని అలాగే ఇసుక అక్రమాలు నివారించడానికి, సహకారానికి టోల్ ఫ్రీ 1800-425-6025 నెంబర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 75000 మెట్రిక్ టన్స్ ఇసుక ప్రజలకు అందుబాటులో ఉందని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు

# మంత్రి కొలుసు పార్థసారధిని కలిసిన చింతమనేని



**నూజివీడు ,జులై 17( ఆంధ్రపత్రిక):** నూజివీడు మంత్రివర్యుల క్యాంప్ కార్యాలయమునందు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ని మర్యాద పూర్వకంగా కలిసిన దెందులూరు ఎమ్, ఎల్, ఏ, చింతమనేని ప్రభాకరరావుతదనంతరం దెందులూరు నియోజకవర్గంలో ని రోడ్లు మరియు హౌసింగ్ సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ అంశాలపై మంత్రువర్యులు సానుకూలంగా స్పందించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లా మరియు దెందులూరు నియోజకవర్గనికి అన్ని విధాలుగా తోడ్పాటు చేసి అభివృద్ధి పథంలో కలిసి పని చేద్దామని హామీ ఇచ్చిన మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి.ఎమ్, ఎల్, ఎ, చింతమనేని ప్రభాకర రావు వెంట పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారం చేయాలి

**బాపట్ల,జులై 17( ఆంధ్రపత్రిక ):** తమ గ్రామంలో సమస్యలు పరిష్కారం చేయా లనీ వెస్ట్ బాపట్ల దరివాది కొత్తపాలెంకు చెందిన దివ్యాంగుడు కోకి రాజశేఖర్ రెడ్డి బాపట్ల ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బుధవా రం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలసి వినతి పత్రం అందించారు.వెస్ట్ బాపట్ల దరివాద కొత్తపాలెం గ్రామస్తులు 120 మందికి ఇంటి స్థలాలు ఇవ్వడం జరి గింది. వాటికి సంబంధించి ఒరిజినల్ పట్టాలు వచ్చినా తమకు ఇవ్వలేదన్నారు. వాటిని అందించాలని మనివి చేశారు. కంకట పాలెం రైల్వే గేటు ప్రక్కన ఉన్న డొంక ను సరి చేసి రోడ్డు వేయించాలని కోరారు.గత ప్రభుత్వం సరైనా కారణాలు లేకుండా దివ్యాంగుల, తెల్ల రేషన్ కార్డులను తొలగించారు. అవి మరలా మంజూరు చేయాలని అన్నారు. త్వరలోనే వాటిని పరిష్కరిస్తా నంటూ ఎమ్మెల్యే చెప్పారని రాజశేఖర్ రెడ్డి తెలిపారు.



# గుంటూరు లక్ష్మీపురంలో రామ్ రాజ్ కాటన్ షోరూమ్ నూతన ప్రారంభోత్సవం





**గుంటూరు , జులై 17( ఆంధ్రపత్రిక ):** తెలుగువారి సాంస్కృతి సాంప్రదాయం గౌరవిస్తూ పూర్వపు భారతీయ సాంస్కృతిని ప్రతి ఒక్కరిలో సాంస్కృతిక భావాన్ని పెంపొందించే విధంగా ఒక ప్రత్యేకమైన వస్త్రధారణను సౌత్ ఇండియా వ్యాప్తంగా పరిచయం చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గొప్ప సంస్థగా రామ్ రాజ్ కాటన్ నిలుస్తుందని తులసి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, ఫైనిర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి రమేష్ పేర్కొన్నారు. బుధవారం గుంటూరు లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ ఎదురు రాంరాజ్ కాటన్ షోరూం నూతన ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తులసి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, ఫైనిర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపులి రమేష్, శ్రీ వెంకట శివ పార్వతి స్పిన్నింగ్ మిల్స్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ మద్దాలి గిరిధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిని ప్రతిభందించే విధంగా దుస్తులను ఏర్పాటు చేసి ఒక ప్రత్యేకమైన గుర్తింపుతో రామ్ రాజ్ కాటన్ ప్రజలకు వస్త్రాలను అమ్మకం చేయటం అభినందనీయమన్నారు. ఒక మారుమూల ప్రాంతంలో చిన్న పరిశ్రమను స్థాపించి అనేక మందికి ఉద్యోగ ఉపాధి కల్పనతో పాటు ఒక ప్రత్యేక ఆలోచనతో తన వ్యాపారాన్ని వివిధ ప్రాంతాలకు విస్తరిస్తూ సమాజం పట్ల బాధ్యతతో అనేక గ్రామాలకు సహాయ సహకారాలు అందిస్తూ అదే ధోరణితో వ్యాపారాన్ని కూడా వివిధ ప్రాంతాలకు విస్తరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి రామ్ రాజన్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. రామ్‌రాజ్ కాటన్ దుస్తుల కంపెనీ అందం మరియు అందం యొక్క సంపూర్ణ సమ్మేళనం అని రామ్‌రాజ్ మృదువైన కాటన్‌తో కూడిన చొక్కాలు మరియు ధోతీలు ధరించడం నిజంగా కనులకు విందుగా ఉంటుంది ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉండే రామ్‌రాజ్ పత్తి ఉత్పత్తులు సమాజానికి ఖ్యాతిని, హోదాను మరియు గౌరవాన్ని ఇవ్వగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి అన్నారు. ఫ్యాన్సీ బోర్డర్ ధోతీలు, స్టెయిన్ గార్డ్ ధోతీలు, పెర్ఫ్యూమ్ ధోతీలు, ముడతలు లేని ధోతీలు, సుభాముహూర్త ధోతీలు, ఎంబ్రాయిడరీ ధోతీలు, మయిల్‌కాన్ ధోతీలు, పంచకచ్చా సిల్క్ ధోతీలు మరియు మరిన్ని. కాటన్ షర్టులు, ఎంబ్రాయిడరీ షర్టులు, ముడతలు లేని షర్టులు, కూల్ కాటన్ షర్టులు, శుభముహూర్త షర్టులు, అల్టిమేట్ షర్ట్‌లు, డిజైనర్ షర్టులు, సిల్క్ షర్టులు, నార చొక్కాలు బోర్డర్ మ్యాచింగ్ షర్టులు, వైట్ అండ్ కలర్ ఫేస్ మాస్క్‌లు మరియు మరిన్ని. యువతను ఆకట్టుకునే వివిధ రంగుల టీ షర్టులు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో రామ్ రాజ్ కాటన్ సిబ్బంది మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# దళిత రాజకీయ చైతన్యమే కారంచేడు సంఘటన

## భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్



**గుంటూరు ,జులై 17( ఆంధ్రపత్రిక):** 1985 లో కారంచేడు దళితుల పై అగ్రకుల భూస్వాముల దమనకాండకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ ఫలితంగా దళిత ఆత్మగౌరవ పోరాట బావుటా దేశంలో సరికొత్త సామాజిక న్యాయశక్తిగా మారి నూతన చట్టాలను సాధించి రాజ్యాంగ హక్కులు పొందగలిగామని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. 39వ కారంచేడు దళిత అమరవీరుల సంస్మరణ సభ జూలై 17న గుంటూరులో భీమ్ భారత్ కార్యాలయంలో జరిగింది. దళిత బహుజన సంఘాల నేతలు నివాళులు అర్పించగా మహిళా నాయకులు రావినూతల కమల కుమారి న్యాయవాది ఈ సభ కి అధ్యక్షత వహించారు. దళిత ఉద్యమాలు అంబేద్కర్ భావజాల స్ఫూర్తితో రాజకీయ సాధికారతతో దళిత లిబరరేషన్ ఉద్యమాలు గ్రామ గ్రామాన కొనసాగించాలని దళిత బహుజన యువత విద్య ఉపాధి రంగాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ మార్గాలను అనుసరించి రాజకీయ చైతన్యం పొందాలని పాగళ్ళ ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ సభలో హైకోర్టు న్యాయవాది వెంగల కోటేశ్వరరావు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ సాదు మాల్యాద్రి. ప్రజా పోరు రాష్ట్ర అధ్యక్షులు పాటిబండ్ల కోటేశ్వరరావు. దళిత మహాసభ రాష్ట్ర నాయకులు కొరబండి బాబురావు. డెమొక్రటిక్ పార్టీ అధినేత టెన్నిస్ రాయ్. శార్వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్. యానాది హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు బాపట్ల ఏసుబాబు.ఆర్ పి ఐ అత్వలే పార్టీ రాష్ట్ర నాయకులు విప్పర్ల ముత్తయ్య. భీమ్ భారత్ జిల్లా నాయకులు యానం ఆనంద్ . ఆంధ్రప్రదేశ్ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి శ్రీనివాస రావు. మాల మహానాడు రాష్ట్ర నాయకులు బత్తుల అనిల్ బాబు. బీఎస్పీ జిల్లా నాయకులు చిరతగుంట్ల వాసు. ఫిజియోథెరపీ డాక్టర్ వి శ్రీనివాస్.భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం. పిడిఎఫ్ జిల్లా నాయకులు బి సుధాకర్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.

# హొటల్ అసోసియేషన్ అభివృద్ధితో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి



**గుంటూరు , జులై 17( ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్ హొటల్స్ అండ్ అలైడ్ ఇన్స్టిట్యూట్ వెల్ఫేర్ అసోసియన్ రాష్ట్ర స్థాయి కార్యనిర్వాహక సమావేశం గుంటూరు అమరావతి రోడ్డులో ఏ కన్వెన్షన్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్, పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అతి తక్కువ సామాన్య వ్యక్తి నుండి సంపన్న వ్యక్తి వరకు ప్రతి ఒక్కరికి పరిచయం లేకుండా అతిథ్యాన్ని అందించే ఏకైక రంగం హొటల్ రంగమని ఈ హొటల్స్ అభివృద్ధి చెందటం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా టూరిజం పర్యాటకం అభివృద్ధికి అడుగులు వేసినట్లు అవుతుందని అటువంటి హొటల్ రంగం గత ప్రభుత్వంలో చేసిన చిన్న చిన్న తప్పిదాల వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో వాటి అన్నిటిని పరిష్కరించి హొటల్ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట ప్రభుత్వం సిద్ధంగా ఉందని హొటల్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి తీసుకువెళ్లి పరిష్కారం లభించే విధంగా తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా హొటల్స్ అసోసియేషన్ కి సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు అవసరమైన స్థలాన్ని కూడా త్వరలోనే ప్రభుత్వ అధికారులతో చర్చించి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్. వి స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన చిన్న పొరపాట్ల వలన హొటల్ నిర్వాహకులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందని అయితే నూతన ప్రభుత్వంలో తమ యొక్క హొటల్ నిర్వాహకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదే విధంగా తమకు కూడ కొంత సబ్సిడీ అందించడం ద్వారా మరింత హొటల్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి తమ తమ యొక్క సమస్యలను విన్నవించి తమ రంగానికి తోడ్పాటున అందించాలని కోరనున్నట్లు తెలిపారు. అనంతరం పలు అంశాలను చర్చించి హొటల్ అసోసియేషన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ రఘువీర్, హోనర్బుల్ సెక్రటరీ నాగరాజు, ట్రెజరర్ ఇ.వి.పూర్ణచంద్ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు వివిధ జిల్లాలకు చెందిన హొటల్స్ మరియు కేటరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు చుండూరు సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు

**చుండూరు, జులై 17( ఆంధ్రపత్రిక ):** నేడు చుండూరు గ్రామం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి బీ ఆదం బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సులో సమాచార చట్టం పై చర్చ జరుగుతుందన్నారు.కావున మండలంలోని అధికారులు,రైతులు, పాల్గొనాలని కోరారు.మధ్యానం 3 గంటలకు సదస్సు ప్రారంభమవుతుంది అన్నారు.

# బాపట్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తుషార్ డూడి

**శాంతి భద్రతల పరిరక్షించడం పై, మహిళలు చిన్నపిల్లలకు సంబంధించిన నేరాలు మీద ప్రత్యేక దృష్టి - సముద్రపు తీర ప్రాంతాలలో పటిష్ట రక్షణ చర్యలు - గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిరోధం హెల్ప్ లైన్**



**బాపట్ల ,జులై 17 (ఆంధ్రపత్రిక) :** జిల్లా ప్రజలకు నిష్పక్షపాతమైన సేవలు అందిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని, మహిళలకు చిన్నపిల్లలకు సంబంధించిన నేరాలు మీద ప్రత్యేక దృష్టి సాధిస్తామని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీగా బాధ్య తలు చేపట్టారు .అనంతరం జిల్లా పోలీస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, జిల్లాలోని శాంతిభద్రతల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ ఐపీఎస్ ట్రైనింగ్ అనంతరం మొదటగా కర్నూలు జిల్లాలో ట్రైనింగ్ ఎస్పీగా పనిచేసి, అనంతరం అసాల్ట్ కమాండర్ గా, చింతపల్లి ప్రాంతానికి అడిషనల్ ఎస్పీగా, కడప జిల్లా అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించి, ఎన్నికల సమయంలో 2024 ఫిబ్రవరిలో గుంటూరు ఎస్పీగా బాధ్యతలు చేపట్టి ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. సాధారణ బదిలీలో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ గా రావడం జరిగిందన్నారు. మహిళలు చిన్నపిల్లల పట్ల జరిగే నేరాలు మీద ప్రత్యేక దృష్టి పెడతామని, పెండింగ్ కేసుల విచారణలో సాంకేతికతను జోడించుకొని వేగంగా దర్యాప్తు చేస్తామన్నారు.సముద్రతీర ప్రాంతంలో భద్రత చర్యలపై మరింత దృష్టి పెడతామని, జిల్లా ప్రజలకు నిష్పక్షపాతమైన సేవలు అందిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామన్నారు.

ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా పోలీస్ స్టేషన్ కి వచ్చి వారి సమస్యలు చెప్పుకొనే విధంగా చూస్తామని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కట్టడి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోయే రోజుల్లో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై, అసాంఘిక కార్యకలాపాలకు సంబ ంధించిన సమాచారం తెలియపరచడానికి హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రారంభిస్తామన్నారు. జిల్లా ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గురించిన సమాచారం పోలీస్ శాఖకు అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జిల్లా ప్రజలు మీడియా మిత్రులు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.అనంతరం అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేస్వర్ , రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ , బాపట్ల డిఎస్పి సిహెచ్. మురళీకృష్ణ కృష్ణ , చీరాల ఇంచార్జ్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్ , జిల్లాలోని సిఐ లు, ఎస్ఐలు తదితరులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చాలు అందజేశారు.

# అన్యాక్రాంతమైన దేవదాయ భూములను కాపాడండి

**- జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**



**విజయవాడ,జులై 17 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర వ్యాప్తంగా అన్యా క్రాంతమైన దేవదాయ భూములను కాపాడాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఈనెల 17వ తేదీన విజయ వాడలో దేవదాయ శాఖా మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఎండోమెంట్ ట్రిబ్యునల్ ను బలోపేతం చేసి త్వరగా దేవదాయ భూముల కేసులు పరిష్కారం అయ్యేటట్లు కృషి చేయాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ లోపాలను ప్రజల దృష్టికి తెచ్చి దుర్మార్గ పాలనను అంత మొందించడంలో ఆనం రామనారాయణ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించినారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆనం రామానారాయణ రెడ్డి స్పందిస్తూ అన్యా క్రాంతమైన భూములు అన్నిటిని స్వాధీన పరచుకోవడానికి సకల చర్యలు చేపట్టామని ఎండోమెంట్ ట్రిబ్యునల్ ను బలోపేతం చేస్తామని తెలిపారు.

# బాపట్ల జీవనాడి టౌన్ హాల్



**బాపట్ల ,జులై 17 (ఆంధ్రపత్రిక) :** సర్వ కళల కేంద్రంగా, బాపట్ల జీవనాడిగా టౌన్ హాల్ విరాజిల్లుతున్నది అని బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పీ సీ సాయిబాబు అన్నారు.బుధవారం స్థానిక టౌన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు పట్టుగొమ్మగా టౌన్ హాల్ నిలిచిందన్నారు. మరెన్నో చారిత్రక ఘటనలకు వేదికగా భాసిల్లుతుందనీ చెప్పారు. తెలుగు ప్రజల స్వరాష్ట్ర వాంఛకు టౌన్ హాల్ ముత్యాల పందిరి వేసిందనీ పేర్కొన్నారు. ఎందరో జాతీయ నాయకుల ప్రసంగాలకు సాక్షీ భూతంగా నిలిచిందనీ గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందనీ వ్యాఖ్యానించారు. 1913 లో ప్రథమాంధ్ర మహా సభ ఇక్కడే జరిగింది. ఇలా టౌన్ హాల్ ఆంధ్రోద్యమానికి పురుడు పోసింది. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు బీజం వేసింది. బాపట్లటౌన్ హాల్ కు 1905 జూలై 17న అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ బ్రాడీ ప్రారంభోత్సవం చేశారు. టౌన్ హాల్ ది 12 దశాబ్దాల చరిత్ర. ఇది ఎందరో కవులు, కళాకారులకు ఆలంబనగా నిలిచిందన్నారు.చారిత్రక టౌన్ హాల్ 119 వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, అక్కడి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, నాటి టౌన్ హాల్ వ్యవస్థాపకులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి, పౌర సమాఖ్య నాయకులు డాక్టర్ బి శరత్ బోస్, డాక్టర్ కె విజయకుమార్, జమ్రుద్ భాషా,రమణ కుమార్, జీవి, సీనియర్ సిటిజన్స్ నాయకులు జీవి బ్రహ్మం, శ్రీహరి రావు. వెంకటేశ్వర్లు, విశ్రాంత అధ్యాపకులు సి హెచ్ వి వి సత్యనారాయణ, జి శాంతారామ్, శర్మ, హేతువాద నాయకులు కరణం రవీంద్ర, రామ్మూర్తి, ఉపాధ్యా యులు గురజాల శ్రీనివాస రావు, అధ్యాపకులు మద్ది ప్రసన్నాంజనే యులు, వాసుదేవరావు, వేంకటే శ్వర రెడ్డి, పుర ప్రముఖులు ఎ. మల్లికార్జున, గంటా శంకరరావు , న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వినియోగదారుల రక్షణ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కొనుగోలు లోపాలపై పరిహారం - అవగాహన పెంపొందించుకోవాలి**



**బాపట్ల ,జులై 17 (ఆంధ్రపత్రిక) :** వస్తూ, సేవలు కొనుగోలు చేసే వ్యక్తిని వినియోగదారుడు అంటారు.కొనుగోలులో లోపాలు, మోసాలు జరిగితే అమ్మకం దారుడు పరిహారం ఇవ్వాలని చట్టాలు చెబుతున్నాయి.అలాంటి చట్టాలపై అవగాహన ఎంత మందికి ఉంది.పరిహారం కోసం ఎంత వరకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. హక్కుల కోసం ప్రజలు ఎలా ఏమి చేస్తున్నారు.వినియోగదారుల ఫోరం ద్వారా ఎలా న్యాయం జరుగుతుంది అనే విషయాల ను బాపట్ల జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ దాసరి. ఇమ్మానియెల్ తెలిపారు.వినియోగదారుల రక్షణ చట్టాన్ని వినియోగించుకోవాలని అన్నారు.కొనుగోలు చేసిన వస్తు,సేవల్లో జరిగే లోపాలు,నష్టాలకు తగిన పరిహారం పొందాల్సిన అవసరం హక్కు ఉందన్నారు.అవగాహన కొరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని వినియోగదారుల సేవా కేంద్రాన్ని సంప్రదించాలని అన్నారు. అలాగే సైబర్ క్రైమ్ , ఆన్ లైన్ మోసాలు, ఈ కామర్స్‌లో నష్టాలు,తూకంలో తేడాలు. ఆహార పదార్థాల నాణ్యత,కల్తీ పై అవగాహన కల్పించడం జరుగుతుంద న్నారు.

**సేవల్లో లోపాలు**

సెల్ ఫోన్ సిగ్నల్,ఇంటర్ నెట్ లోపాలు,ఆర్టీసి,రైలు ప్రయాణాల్లో లోపాలు వివరించి పరిష్కారం కోసం సూచనలు ఇవ్వడం జరుగుతుంది.వ్యవసాయం సంబంధిత సేవల్లో అవగాహన .బాధితులకు న్యాయం జరిగేలా కేసులు నమోదు చేసేందుకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం...

**ఫిర్యాదు నెంబర్లు**

1967 సివిల్ సప్లైస్,1930 సైబర్ క్రైమ్ ,1915 జాతీయ వినియోగదారుల సహాయ కేంద్రం. ఇది 17 భాషల్లో అందుబాటులో ఉంది.1915 నెంబరు లో ఫిర్యాదు చేస్తే వారం నుంచి 15 రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుంది.దీన్ని బాధితులు తప్పక సద్వినియోగం చేసుకోవాలి.

**ఈ కామర్స్**

ఈ కామర్స్ లో కొనుగోలు చేసేవారు కంపెనీ అడ్రెస్స్, ఈ మెయిల్,ఫోన్ నెంబర్లను తప్పక ఉండేలా చూసుకోవాలి అన్నారు.నేడు ఆన్ లైన్ వ్యాపారం చేస్తున్న ప్రతి ప్రభుఖ కంపెనీ పేరులో డూప్లికేట్ కంపెనీలు ఉన్నాయి.వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి.తప్పని సరిగా కొనుగోళ్లకు ముందు తనిఖీ చేసుకోవాలి. ఒరిజినల్ కంపెనిల్లోనే కొనుగోలు చేసుకోవాలి.

**ఓపెన్ అప్షన్ పెట్టుకోవాలి**

ఆన్ లైన్ లో కొనుగోలు చేసే వస్తువుల డెలివరిని ఓపెన్ డెలివరి ఆప్షన్ పెట్టుకోవాలి.దీనివలన బాక్స్ ఓపెన్ చేసి ఆర్డర్ ఇచ్చిన వస్తువు ....వచ్చిన వస్తువు ఒకటే అనేది సరి చూసుకుని నిర్ధరించుకున్నాకే సంతృప్తి చెందితే డబ్బులు కట్టి వస్తువు తీసుకోవాలి అని వివరించారు. ఈ ఆప్షన్ అమోజాన్,ఫ్లిప్ కార్ట్ ఇతర ప్రముఖ కంపెనీల్లో ఉంది.

**టెలికం కంపెనీల లోపాలు**

టెలికం కంపెనీలు నెల రీ ఛార్జ్ 30 రోజులకు ఉండాలి.

కొన్ని ప్లాన్ లలో మాత్రమే అరకొరగా 30 రోజుల రీచార్జ్ ఇస్తున్నారు.ఎక్కువ ప్లాన్ లు 28 రోజులు మాత్రమే ఉంటున్నాయి.దీన్ని గమనించి రీ ఛార్జ్ చేసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ సిగ్నల్ నెట్ స్పీడ్ చెప్పినంత రాకపోతే ఫిర్యాదు చేయవచ్చు.

**బంగారు ఆభరణాల కొనుగోలు**

బంగారం అభరణాలు కొనుగోలు చేసేటప్పుడు BIS హాల్ మార్క్ ఉండాలి. కేడిఎం శాతం ఎంత ఉంది.తయారు దారుని ముద్ర ఉండాలి.బిల్లు తప్పక తీసుకోవాలని అన్నారు.

**త్రాగు నీరు**

త్రాగు నీరు బాటిళ్లు కొనుగోలు చేసేటప్పుడు తయారు తేదీ,చివరి తేదీ,తయారు దారునీ చిరునామా,పరిమాణం,క్యాలరీలు ఏమున్నాయో పెద్ద అక్షరాలతో ప్రింట్ చేసి ఉండాలి.అది చెక్ చేసుకోవాలి.

**ఫాస్ట్ ఫుడ్ మోసాల పట్ల జాగ్రత్త అవసరం**

ఫాస్ట్ ఫుడ్ మోసాల పట్ల జాగ్రత్త అవసరం.ఆహార పదార్థాల్లో రంగులు కలపడం,టెస్టింగ్ సాల్ట్ వల్ల పొట్ట, నాడి సంబంధిత రోగాలు వస్తాయి.మెదడు సంబంధిత వ్యాధులు వస్తాయి.నిబంధనల ప్రకారం హాని కలిగించే రంగులు వేయరాదు.టెస్టింగ్ సాల్ట్ 0.3 మాత్రమే వేయాలి.కానీ అమితంగా వేస్తున్నారు. ఇది తినడం వలన చిన్న పిల్లలకు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ఈ ఫుడ్ కు పిల్లలు బానిసలు అవుతున్నారు.భవిష్యతరాలు నిర్వీర్యం అవుతాయి.అనారోగ్య సమాజం వస్తుంది.

**కలర్ సోడాలు**

రంగు కలిపిన నాసిరకం సోడాలు, అనుమతులు లేకుండా విక్రయాలు చేస్తున్నారు.అవి సేవించడం వలన పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు.

**తినుబండారాలు**

లోకల్ తయారు స్వీట్స్ లో నాణ్యత లోపం ఉంటుంది. లూజ్ పాకింగ్ వస్తువులు తినడం హానికరం.ఏమన్నా అయితే జవాబు చెప్పేవారు ఉండరు.లోకల్ బ్రాండ్ కుర్ కురేలు మార్కెట్ లో విపరీతంగా విక్రయాలు చేస్తున్నారు.అవి తింటే చిన్నారులకు ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**నకిలీ విత్తనాలు**

నకిలీ విత్తనాలు,ఎరువులు వస్తున్నాయి .అవి కొనుగోలు చేయరాదు. ఈ విషయం పై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలి.పురుగు మందులు, ఎరువులు,రసాయనాలు,విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పని సరిగా రసీదు తీసుకోవాలి. ఈ పాస్ చేయాలి. విత్తనాల లో మొలక శాతం పరిశీలించాలి. వినియోగించిన తర్వాత పురుగుమందుల డబ్బాలు,ప్యాకెట్లు,సంచులను జాగ్రత్త పరచాలి.

పంట చేతికి వచ్చే వరకు రసీదులు జాగ్రత్త చేసుకోవాలి. అవక తవ కలు జరిగితేవినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించి నష్ట పరిహారాన్ని పొంద వచ్చు.వినియోగదారుల కమిషన్ కార్యాలయాలు గుంటూరు,ఒంగోలులో ఉన్నాయి.

# ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి

**పశ్చిమ శాసనసభ్యులు సుజనాచౌదరి**




**విజయవాడ పశ్చిమ, జూలై 17, (ఆంధ్రపత్రిక):** ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించడంతో ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని వాహనచోదకులకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలియచేశారు. నియోజకవర్గంలోని పర్యటనలో భాగంగా బుధ వారం భవానిపురం శివాలయంసెంటర్ వద్ద నుంచి స్వాతి సెంటర్ వరకు ఏర్పాటు చేసిన హెల్మెట్ ధరించడం వలన వాహన చోదకులకు ఎటువంటి మేలు జరుగుతుంది అనే విషయాలపై చైతన్య పరిచే కార్యక్రమం చేపట్టి సుజనా చౌదరి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం హెల్మెట్ ధరించాలన్నారు.ఈ ర్యాలీలో ట్రాఫిక్ ఏసిపి బి జనార్ధన్, భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు, జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, బొమ్మసాని సుబ్బారావు, జనసేన 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష,49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ , మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, ట్రాఫిక్ సిబ్బంది,ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఫోటోగ్రాఫర్ సాంకేతిక మార్పు చెందినప్పుడే మనుగడ



**పొన్నూరు,జూలై 17, (ఆంధ్రపత్రిక):** మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఫోటోగ్రాఫర్ సాంకేతిక పరంగా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ జిలాని పేర్కొన్నారు. పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా కార్యవర్గం చే ఫోటో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు జిల్లా అధ్యక్షులు కోసూరి మాధవరావు బుధవారం స్థానిక అబ్దుల్ కలాం షాదీ ఖానా నందు ప్రమాణ స్వీకారం చేయించారు.ది పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షులుగా ఆర్కే రామకృష్ణ ,గౌరవ సలహాదారులు గా గంగాధర్ , వెంగళ రెడ్డి లు కన్వీనర్: షేక్ రహంతుల్లా కోఆర్డినేటర్ గా బి .ప్రసాద్, అధ్యక్షులుగా మొహమ్మద్ జిలాని ఉపాధ్యక్షులుగా గేరా సుధీర్ కార్యదర్శిగా డిబిజి తిలక్ ,సహాయ కార్యదర్శి గా షేక్.జా నీ, కోశాధికారిగా బొమ్మిశెట్టి రామాంజనేయులు( రాము),కార్యవర్గ సభ్యులు గా షేక్ బాజీ,అత్యాల నోవా,గుర్రం పరమయ్య, కె .ఆంజనేయులు, ఆలపాటి సృజన్ ,గేరా చంటి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన జిలాని మాట్లాడుతూ అసోసియేషన్ ఫోటోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ లోని సభ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని, ఐడి కార్డులు, ప్రమాద బీమా( ఇన్సూరెన్స్) చేయించడంతోపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయటం ద్వారా ఫోటోగ్రాఫర్లు సాంకేతికపరంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్క సభ్యుడు సహకరించడం ద్వారానే ఇది సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కోసూరి మాధవరావు మాట్లాడుతూ పొన్నూరు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ గత ఎన్నో సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్లకు సేవలు అందిస్తున్నదని, పొన్నూరు అసోసియేషన్ కు కావలసిన సహకారాన్ని తమ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి పరిష్కరించే విధంగా అసోసియేషన్ ముందుకు రావాలని, నూతన కార్యవర్గం అసోసియేషన్ సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వాతీ కలర్ ల్యాబ్ అధినేత ఉన్నవ అనిల్ మాట్లాడుతూ అసోసియేషన్ కు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు . నూతన కార్యవర్గ సభ్యులను వారు అభినందించారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన మహమ్మద్ జిలాని ,డిబిజి తిలక్ లను అసోసియేషన్ సభ్యులు, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రవి రాకేష్ దేవ్, ఎన్ బాలకృష్ణ లతోపాటు రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు సాయిరాం మురళి, సీసీ సాంబయ్య, ఎస్ ఎల్ కలర్ ల్యాబ్ అధినేత మురళి, కొల్లా ఫోటో స్టోర్స్ అధినేత పున్నారావు, డిజి సుబ్బారావు, షేక్ సుభాని , అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎస్ గెజిట్ నిలుపుదల పట్ల హర్షం

**ఉమ్మడి కృష్ణా జిల్లాల పీఆర్టియు నాయకులు పెద్ది బోయిన, కోసూరు.**





**మచిలీపట్నం,జులై 17 (ఆంధ్రపత్రిక) :** జిపిఎస్ గెజిట్ జీవో కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయడం పట్ల పి ఆర్ టి యు కృష్ణా జిల్లా అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోసూరి రాజశేఖర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సిపిఎస్ ని రద్దు చేస్తామని 2019 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పిందని, కూటమి ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని అన్నారు. అలాగే 2018 జూలై నుండి ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డిఏ బకాయిలు, పి ఆర్ సి బకాయిలు దశలవారీగా విడుదల చేయాలని, అతి త్వరలో 12వ పిఆర్సికి సంబంధించి ఐ . ఆర్.ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రకటించాలని అన్నారు ఇప్పటికే చాలా ఆలస్యమైందని తెలిపారు. ఇప్పటిదాకా చాలా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన ఆర్జిత సెలవును మంజూరు చేయాలని అన్నారు. ఈ విషయాలన్నీ పిఆర్టియు నాయకులు విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారని త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామని వారు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు మేలు చేసే ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాషా, ఈశ్వరరావు, వెంకటరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను భ్రష్టుపట్టించిన వైసీపీ ప్రభుత్వం

**తెలుగుదేశం మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ధ్వజం**



**విజయవాడ పశ్చిమ, జూలై 17, (ఆంధ్రపత్రిక):** గత వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టుపట్టించిందని తెలుగుదేశం మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతు గత వైసీపీ పాలనపై , మాజీ సీఎం జగన్‌పై మండిపడ్డారు. ప్రజలు ఎన్నికల్లో వాతలు పెట్టినా జగన్మోహన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదన్నారు. పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు పర్యటన చేస్తున్నారని,మీ పరిపాలన ఎలా చేశారో చెప్పాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందని, అందుకే శ్వేతపత్రాల ద్వారా విషయాలను ప్రజలకు తెలియచేస్తున్నారని వివరించారు. వైసిపి వాళ్ళ దొంగతనాలు ఎక్కడ బయటపడతాయో అని భయపడి ప్రెస్ మీట్‌లు పెడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు సీఎం అవ్వగానే పెంచిన పింఛన్‌ను అందించారని,జగన్ ముఖ్యమంత్రి అవ్వగానే ప్రజావేదిక కూల్చారని తేడాలు చెప్పారు. జగన్ ఐదు సంవత్సరాలు పాటు రాష్ట్రాన్ని చెత్తగా మార్చేశారని,ఆ చెత్తంతా చంద్రబాబు క్లీన్ చేస్తున్నారని,35 రోజుల్లోనే ఆ చెత్త అంత క్లీన్ అయిపోతుందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు ఢిల్లీ టూర్లు చేస్తున్నారన్నారు. ఇప్పటికీ ప్రజలు వైసిపి పార్టీని అసహ్యించుకుంటున్నారని, ఆ 11 సీట్లు ఎందుకు ఇచ్చామని ప్రజలు ఆలోచిస్తున్నారని,పూర్తిగా భూస్థాపితం చేస్తే బాగుండు అనుకుంటున్నారని వెంకన్న చెప్పారు. పేర్ని నాని బందర్ ను ఏం అభివృద్ధి చేశాడని, ఇప్పటివరకు పోర్టు అనేది పూర్తి చేయలేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పోర్ట్ నిర్మాణం పూర్తి చేస్తారని, మచిలీపట్నానికి 70,000 కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ తీసుకొస్తున్నామని చెప్పారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి రావడం అనేది ఇంకా కలేనని ఎద్దేవాచేసారు. 2024 నుంచీ 2029 కాలంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని చెప్పారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు కామా దేవరాజు, కొట్టేటి హనుమంతరావు, ఉమ్మడి చంటి,తుపాకుల వెంకటేశ్వర్లు, బి. నందకుమారి, పేరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే అందుబాటులోకి విద్యాధరపురం స్టేడియం

**పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి**



**విజయవాడ పశ్చిమ, జూలై 17, (ఆంధ్రపత్రిక):** స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా లేబర్ కాలనీలో స్టేడియం నిర్మాణం జరుగుతోందని, త్వరలోనే అందుబాటులోకి తీసుకు వస్తామని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి డివిజన్ పర్యటనలో భాగంగా గట్టు వెనుక ప్రాంతాల్లో,44 డివిజన్‌లో పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. లేబర్ కాలనీలో ఉన్న స్టేడియం నిర్మాణం పనులు పరిశీలించి సంబంధిత అధికారులు నుంచి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

లేబర్ కాలనీలో డ్రైనేజీ పొంగి పొర్లు తోందని తమ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేలు కోరారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్లే ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటు న్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యలు నెలకొన్న ప్రాంతాల్లో ఎన్డీఏ నాయకులకు తమ సమస్య విన్నవించాలని స్థానికులకు ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కీర్తన, భాజపా నాయకులు అడ్డూరి శ్రీరామ్ , జనసేన నాయ కులు తిరుపతి సురేష్ అనూష, మల్లెపు విజయలక్ష్మి,టిడిపి నాయ కులు బొడ్డుపల్లి శ్రీనివాస రావు, ఎన్డీఏ నాయకులు, తదితరులు ఎమ్మెల్యే డివిజన్ పర్యటనలో పాల్గొన్నారు.

# ఏఐటీయూసి శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యండి



**నూజివీడు ,జులై 17 (ఆంధ్రపత్రిక) :** మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) రాష్ట్రస్థాయి వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యాలని ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని. రామారావు అన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం ) రాష్ట్రస్థాయి వైజ్ఞానిక శిక్షణా తరగతులు ఈనెల అనగా జూలై 24, 25, 26 తేదీలలో మదనపల్లి హార్సిల్ హిల్స్ జరుగు తాయి,, ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్రంలోని మున్సిపల్ రంగంలో పారిశుధ్య మరియు ఇంజనీరింగ్ విభాగంలో జరగబోవు మౌలిక మార్పుల పట్ల, వీధుల్లో కార్మికుల విధి విధానాల పట్ల అవగాహన కలిగించడం ఆ మేరకు ఆయన వారిని చైతన్యం చేయడానికి శిక్షణా తరగతులు దోహదపడతాయ, గత ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు సంక్షేమ పథకాలు తొలగింపులు మరియు పర్మినెంట్ కార్మికుల పెండింగ్ అరియర్స్ పైన ముద్దు నిద్ర వ్యవహరించిన తీరు అందరికీ తెలిసిందే,. ఆప్కాస్ పేరుతో కార్మికులు వారు పదవి విరమణ పొందిన లేదా మరణించిన వారి కుటుంబ సభ్యులకు తిరిగి ఉద్యోగం ఇవ్వకుండా, వారికి పనులు కల్పించడంలో కొరత వేసేలాగా రాజకీయ జోక్యం కల్పించి కలెక్టర్లను పూర్తి అథారిటీగా మార్చి బాధిత కుటుంబాలకు కాక రాజకీయ నాయకుల కనుసన్నల్లో ఉద్యోగాలు అప్పజెప్పారు ఈ దశలో భవిష్యత్ ఉద్యమ కార్యచరణకు మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు శిక్షణ ఇచ్చి, వారి ఎదుర్కొనే సమస్యల పట్ల ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. బుచ్చి బాబు, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల. పుల్లారావు, జిల్లా మునిసిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు కే. విగ్నేష్,నూజివీడు మున్సిపల్ యూనియన్ నాయకులు .కె. సుదర్శనం,, పీ. శ్రీనివాసరావు, వి . ఏరిక్షన్, యం. విజయ్, ఎం ఏసు, నంద తదితరులు పాల్గొన్నారు.

# సీఎంవో ఆదేశాలతో విచారణ

(మొదటిపేజీ తరువాయి)

దానిపై విచారణ చేస్తున్నారు. ఆర్థికశాఖ డిప్యూటీ సెక్రటరీ శాంతికుమారి, న్యాయశాఖలో సెక్షన్ ఆఫీసర్ హరిప్రసాద్ రెడ్డి పాత్రపై వివరాలు సేకరిస్తున్నారు. ఇద్దరు అధికారులు గత చరిత్రపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు.అధికారులిద్దరూ బిజినెస్ రూల్స్ పాటించారా? లేదా? అనే కోణంలో విచారించగా.. బిజినెస్ రూల్స్ ఉల్లంఘన జరిగినట్టు ప్రాథమిక నిర్ధారణ వచ్చారు. చివరి ఆరు నెలల్లో పాత ప్రభుత్వంలో అమలు కాని నిర్ణయాల ఫైళ్లను కొత్త ప్రభుత్వం ముందు ఉంచాలని నిబంధనలు చెబుతున్నాయి. అమల్లో లేని పాత ప్రభుత్వ నిర్ణయాల అమలుకు కొత్త ప్రభుత్వ అనుమతి తప్పనిసరని బిజినెస్ రూల్స్‌లో ఉందంటుని సచివాలయ వర్గాలు వెల్లడించాయి. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన రోజు జీవో జారీ చేయడం సరిగ్గా నెల రోజుల తర్వాత గెజిట్ అప్లోడ్ చేయడం వెనుక కుట్రకోణం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయి. వివిధ శాఖల్లో, మంత్రులు, అధికారుల పేషీల్లో ఇంకా ఎవరైనా కోవర్టులున్నారా అనే కోణంలో ప్రభుత్వం ఆరా తీస్తోంది.

# ఎపికి 'హోదా' అవసరం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. గత ప్రభుత్వం మొండి వైఖరితో భూ హక్కు చట్టాన్ని తెచ్చిందన్నారు. ఉచిత ఇసుక వల్ల స్థానిక నాయకులు, మంత్రులు జోక్యం చేసుకుని చెడ్డ పేరు తెచుకోవద్దని సూచించారు. వైజాగ్ భీమిలిలో ఎర్రమట్టి దిబ్బలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో 1.75 లక్షల ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఢిల్లీ ప్రయాణం మంచి దేనని సీపీఐ రామకృష్ణ వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని రామకృష్ణ విమర్శించారు. రాష్ట్రాన్ని ఆర్థిక అధోగతిని నుంచి బయట పడేయాలన్నారు. ప్రత్యేక హోదా కోసం సీఎం కేంద్రంపై ఒత్తిడి చెయ్యాలన్నారు. బీహార్ సీఎం ప్రత్యేక హోదా కోరుతున్నా రన్నారు. విభజన హామీ అమలు, ప్రత్యేక హోదా అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. నిధులు లేకుంటే రాష్ట్రంలో ప్రాజెక్టులు, రోడ్లు ఎలా కడతారని ప్రశ్నించారు. పోలవరంలో అవకతవకలు జరిగితే సరిదిద్ది ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలపై ఒత్తిడి తెచ్చి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చేస్తామన్నారు. అమరావతితో పాటు పోలవరం కూడా పూర్తి చెయ్యాలని రామకృష్ణ పేర్కొన్నారు.

# పెద్దిరెడ్డికి షాక్..

(మొదటిపేజీ తరువాయి)

తగిలింది. పెద్దిరెడ్డి భూముల దందాలకు చిత్తూరు జిల్లా కలెక్టర్ బ్రేక్ వేశారు. పుంగనూరు నియోజకవర్గం రాగాని పల్లిలో రూ. 100 కోట్లు విలువ చేసే 982 ఎకరాల ప్రభుత్వ అనాదీన భూములను పెద్దిరెడ్డి, ఆయన అనుచరులు కాజేశారు. పెద్దిరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ఆయన అనుచరులకు నాటి అధికారులు ఈ భూములను కట్టబెట్టారు. అయితే, కొత్త ప్రభుత్వంలో వీరి అరాచకాలు, అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయట కొస్తున్నాయి. తాజాగా స్థానిక రైతులు కొందరు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూములను కబ్జా చేశారని.. పెద్దిరెడ్డి అనుచరుల పేరిట ఆ భూములను రిజిస్ట్రేషన్ చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన కలెక్టర్.. వెంటనే అన్యాక్రాంతమైన భూములపై ఫోకస్ పెట్టారు. ఈ భూములపై రివిజన్ పిటిషన్ వేయాలని ల్యాండ్ సెటిల్‌మెంట్ కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.పుంగనూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలు అన్నీ ఇన్నీ కావని స్థానికులు చెబుతున్నారు. అధికారం దర్పంతో తాను ఏం చేసినా చెల్లుద్దని.. ఇష్టారీతిన వ్యవహరించేవారని ఆరోపిస్తున్నారు. వందలాది ఎకరాల భూములను కబ్జా చేశారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. పెద్దిరెడ్డి దోపిడీపై, కబ్జాలపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎపిలో కొత్త విమానాశ్రయాలు?

(మొదటిపేజీ తరువాయి)

పురందేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఆమె ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం, శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా దగదర్తి. శ్రీకాకుళం జిల్లా మూలపేటలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయగలు గుతున్నామన్నారు. అభివృద్ధి, కనెక్టివిటీ పెంపుతో పాటు ఆర్థిక పురోగతికి కూడా ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.మరోవైపు సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చిన్న ఎయిర్పోర్టులు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో భోగాపురం విమానాశ్రయ పనుల్లో వేగం పెరిగింది. సీఎం ఇటీవల అక్కడ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు.

# తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తున్నా. ప్రజల కోసమే పరిపాలన అయిన ప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన ఇతర సమాచారం ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇకనుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వెంకయ్య నాయుడు పోస్ట్?చేశారు. తొలిసారి తెలుగులో జీవో ఇవ్వడం తెలుగువాళ్లందరికీ ఆనంద కరమని ప్రముఖ కవి -ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. 'తెలుగు కవులు, రచయితలు, భాషాభిమానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్న 'తెలుగు జీవో' ఇప్పుడు వచ్చింది ఇప్పటికి ఇది ఒక చరిత్ర. తెలంగాణ ప్రభుత్వ భాషాభిమనం లోకానికి ప్రకటితమైందని అన్నారు.

# నాస్కామ్‌కు లోకేశ్ ఆహ్వానం

**అమరావతి,జూలై 17 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ఐటీ, ఏఐ, డేటా సెంటర్ క్లస్టర్ విస్తరణకు నాస్కామ్‌కు ఐటీ మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం పలికారు. నాస్కామ్‌కు స్వాగతం పలికేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందంటూ ఆహ్వానం పంపారు. కర్ణాకట ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 పారిశ్రామిక బిల్లుపై నాస్కామ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆ సంస్థ నిరాశను ఏపీ ప్రభుత్వం అర్థం చేసుకుందన్న లోకేశ్.. ఏపీలో ఐటీ, ఐటీ సేవలు, ఏఐ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్ క్లస్టర్కి వ్యాపారాలను విస్తరించుకోవచ్చని నాస్కామ్‌కు లేఖ రాశారు. విశాఖలో ఏఐ. డేటా సెంటర్ ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందని ప్రతిపాదనలో తెలిపారు. తమ వ్యాపారాలను ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేసుకోవచ్చని ఆహ్వానించారు. ఏపీలో పెట్టుబడులకు అత్యుత్తమ సౌకర్యాలు, నిరంతర విద్యుత్, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నాస్కామ్ ఐటీ సంస్థకు ప్రభుత్వం నుంచి పరిమితులు లేని నైపుణ్యం కలిగిన ప్రతిభను అందిస్తామని లోకేష్ వెల్లడించారు.

# నీతి ఆయోగ్‌లోకి రామ్మోహన్‌నాయుడు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రివర్గం ఏర్పడిన నేపథ్యంలో నీతి అయోగ్ కూర్చును సవరించారు. ఎక్స్ అఫీషియో సభ్యుల జాబితాలో కొత్త వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను చేర్చారు. ప్రత్యేక ఆహ్వానితుల జాబితాలో మంత్రులు జేపీ నడ్డా (వైద్య ఆరోగ్యం), కింజరాపు రామ్మోహన్ నాయుడు (పౌర విమానయానం), హెచ్‌డీ కుమారస్వామి (ఉక్కు, భారీ పరిశ్రమలు), జితన్‌రాం మాంఝీ (ఎంఎస్ఎంఈ), రాజీవ్ రంజన్ సింగ్ (పంజాయతీరాజ్, పశుసంవర్థకం), జూయెల్ ఓరం (గిరిజన వ్యవహారాలు), అన్నపూర్ణాదేవి (మహిళా శిశు సంక్షేమం), చిరాగ్ పాశ్వాన్ (ఆహారశుద్ధి పరిశ్రమలు) ను చేర్చారు.

# గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య మధ్యాహ్నం మొదలైన భీకర కాల్పులు సాయంత్రం వరకు కొనసాగాయని పోలీసు అధికారులు తెలిపారు. దాదాపు ఆరు గంటల పాటు కాల్పులు జరగ్గా.. ఇప్పటివరకు 12మంది మృతదేహాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అలాగే, మూడు ఏకే-47 తుపాకీలతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిపాగడ్ దళం ఇంఛార్జి డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం అలియాస్ విశాల్ ఆత్రం ఉన్నట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. మిగతా మృతదేహాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మృతుల్లో ఇద్దరు తెలుగువాళ్లు ఉన్నట్లు సమాచారం.

# నటుడు నారాయణమూర్తికి అస్వస్థత

**హైదరాబాద్,జూలై17 (ఆంధ్రపత్రిక):** దర్శక నటుడు, నిర్మాత ఆర్ నారాయణ మూర్తి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన్ను హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో ఆర్ నారాయణమూర్తికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయగా.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు స్పష్టం చేశారు.బుధవారం ఉదయం ప్రసాద్ ల్యాబ్స్ లో ఆర్ నారాయణమూర్తి ఓ ప్రెస్ మీట్ కు హాజరయ్యారు. ఆ ప్రెస్ మీట్‌లో నారాయణమూర్తి ఏమీ మాట్లాడలేకపోయారు. తనకు చాలా నీరసంగా ఉందని.. కళ్లు తిరుగు తున్నాయని నారాయణమూర్తి చెప్పారు. దీంతో ఆయన పక్కనే ఉన్నవారు నారాయణమూర్తిని వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. నారాయణమూర్తికి 2 నెలల క్రితమే గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. గుండె నాళాల్లో బ్లాకులు ఉండటంతో బైపాస్ సర్జరీ చేశారు.

# గతంలో శాంతిభద్రతలు కరువు

**అమరావతి,జూలై 17 (ఆంధ్రపత్రిక):** శాంతిభద్రతల అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయనున్నారు. గురువారం మధ్యాహ్నం 3గంటలకు రాష్ట్ర సచివాలయంలో శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గడచిన ఐదేళ్లలో శాంతి భద్రతల పరంగా రాష్ట్రంలో వ్యవహరించిన తీరు, అక్రమ కేసులు, నిర్బంధకాండ, ప్రతిపక్షాల అణచివేత. పౌరులపై నమో దైన కేసులు తదితర అంశాలపై శ్వేతపత్రం ద్వారా వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. భావప్రకటనా స్వేచ్చను అడ్డుకునే లా గత పాలకులు వ్యవహరించిన తీరు, సాధారణ పౌరుల పైనా కేసులు నమోదు చేసిన వ్యవహారం, ఎస్సీలపై దాడులు, హత్య కేసులు తదితర అంశాలనూ ప్రస్తావించే అవకాశముంది. అమరావతి రైతుల ఉద్యమాన్ని అణచివేసేలా అప్పట్లో వైకాపా ప్రభుత్వం వ్యవహరించిన తీరు, డాక్టర్ సుధాకర్, దళితుడైన డ్రైవర్ సుబ్రమణ్యం, కోడి కత్తి కేసు వ్యవహారంలో గత ప్రభుత్వం వైఖరి, వివేకా హత్యకేసులో కేంద్ర దర్యాప్తు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవటం వంటి అంశాలను శ్వేత పత్రంలో ప్రస్తావించనున్నట్టు తెలుస్తోంది. గడచిన ఐదేళ్లుగా హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్లు ప్రజల ముందుకు తీసుకురానున్నట్టు సమాచారం.

# దుబాయ్ యువరాణి సంచలన ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)

మాధ్యమం ద్వారా తన భర్త షేక్ మనా బిన్ హమమ్మద్ బిన్ రషీద్ బిన్ మనా అల్ మక్తూమ్‌కి (30) విడాకులు ఇచ్చింది. ఇస్లాం మతం ప్రకారం.. ట్రిపుల్ తలాక్‌తో విడాకులు ఇస్తున్నట్లు ఆమె ఇన్‌స్టాలో పోస్టు పెట్టింది. అంతేకాదు.. తాను విడాకులు ఇవ్వడానికి గల కారణం ఏంటో కూడా ఆ పోస్టులోనే రివీల్ చేసింది. ఇతర సహచరులతో బిజీగా ఉన్నారు కాబట్టి, ఈ విడాకులు ప్రకటిస్తున్నానని ఆమె బాంబ్ పేల్చింది. ప్రియమైన భర్త.. మీరు ఇతర సహచరులతో ఎక్కువ కాలం గడుపుతున్నారు. కాబట్టి.. మీకు విడాకులు ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. నేను మీకు విడాకులు ఇస్తున్నా.. నేను మీకు విడాకులు ఇస్తున్నా.. నేను మీకు విడాకులు ఇస్తున్నా (ట్రిపుల్ తలాక్. ఇకపై మీరు జాగ్రత్తగా ఉండండి.. ఇట్లు మీ మాజీ భార్య' అంటూ షేఖా మహ్రా ఆ ఇన్‌స్టా పోస్టులో రాసుకొచ్చింది. వీళ్లిద్దరు విడిపోతున్నారని గత కొన్ని రోజుల నుంచే పుకార్లు షికారు చేస్తున్నాయి. ముఖ్యంగా.. తన కూతురితో ఓ ఫోటో పోస్టు చేసి, 'ఇద్దరం మాత్రమే' అంటూ క్యాప్షన్ పెట్టినప్పుడు ఆ రూమర్లు ఊపందుకున్నాయి. ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకోవడంతో పాటు తమతమ ఫోటోలు కూడా డిలీట్ చేశారు. ఇప్పుడా రూమర్లను నిజం చేస్తూ.. మహ్రా విడాకులు ప్రకటించింది. దిలావుండగా.. దుబాయ్‌లో ప్రముఖ వ్యాపారవేత్త అయిన షేక్ మనా బిన్ మహమ్మద్‌తో షేఖా మహ్రాకు గతేడాది మే నెలలో వివాహం జరిగింది. వీళ్లు పెళ్లి చేసుకున్న రెండు నెలల తర్వాత.. ఈ జంటకి ఓ పండంటి కుమార్తె పుట్టింది. బిడ్డ పుట్టినప్పుడు.. ఇది తమ జీవితంలో ఎంతో అద్భుతమైన క్షణాలు అంటూ సోషల్ మీడియాలో తమ భావోద్వేగాలను కూడా పంచుకున్నారు. ఇంతలోనే ఏమైందో ఏమో తెలీదు కానీ.. వీళ్లిద్దరి మధ్య దూరం పెరగడం, అది విడాకుల దాకా రావడం జరిగింది. కాగా.. షేఖా మహరా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైస్ ప్రెసిడెంట్, ప్రధాన మంత్రి, దుబాయ్ పాలకుడి కుమార్తె. యూఏఈలోని డిజైనర్లు, మహిళల హక్కుల కోసం పోరాడే ధీర వనిత.

# మేడిగడ్డకు భారీగా వరదనీరు చేరిక



**భూపాలపల్లి,జూలై 17 (ఆంధ్రపత్రిక):** కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం సరస్వతీ బ్యారేజీలో సెస్మిక్ పరీక్షలకు వర్షం కారణంగా తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో నిపుణులు బ్యారేజ్ టెస్టులు నిలిపివేశారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కు వరద ఉధృతి క్రమక్రమంగా పెరుగుతుంది. గత రెండు రోజుల నుండి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి, ప్రాణహిత నదులలోకి వరద నీరు చేరి ప్రవహిస్తుంది. దీంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద 49వేల 500 క్యుసెక్కుల వరద వస్తుండగా బ్యారేజ్ లోని 85 గేట్లన్ని పూర్తిగా ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లుగా ఇరిగేషన్ అధికారులు దిగువకు తరలిస్తున్నారు. ఎగువన ఉన్న కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత నదుల నీటిమట్టం 5.40 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తుంది. మానేరు నుంచి 4 వేల క్యూసెక్కుల వరద రావడంతో పనులకు ఆటంకం కలిగింది. బ్యారేజీకి ఎగువ, దిగువన 44 జియో ఫిజికల్, సెస్మిక్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, మరో 9 పరీక్షలు పెండింగ్లో ఉన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో సింగరేణి ఉపరితల బొగ్గు గనుల్లో భారీగా నీరు, మట్టి చేరి ఉత్పత్తికి అంతరాయం కలిగినట్లు అధికారులు తెలిపారు. భూపాలపల్లి ఓసీ-2, 3 గనుల్లో 6 వేల టన్నులు, తాడిచర్ల ఓసీలో 4 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని, దాదాపు సింగరేణికి రూ. కోటి వరకు నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. కాగా, వర్షాలు తగ్గుము ఖం పట్టిన వెంటనే పనులు ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో అన్నారం (సరస్వతి) బరాజ్ అప్ స్ట్రీమ్‌లో చేపట్టిన రెండో దశ జియో ఫిజికల్ పరీక్షలు బుధవారం నిలిచిపోయాయి. 29, 30వ గేట్ వద్ద పుణె నుంచి వచ్చిన సీడబ్ల్యూపీఆర్ఎస్ రెండో బృందం వారం రోజులుగా బోర్ వెల్ వేస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వాన తగ్గుముఖం పట్టిన తర్వాత మళ్లీ పరీక్షలు చేపడతామని ఇంజినీర్లు తెలిపారు.

# అజిత్ పవార్‌కు ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

ఎన్సీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలు పింప్రీ చించ్వాడ్ యూనిట్ చీఫ్ అజిత్ గవాహనేతోపాటు యష్ సానే, రాహుల్ బోంస్లే, పంకజ్ బాలేఖర్లు బుధవారం రాజీనామా చేశారు. అయితే వీరంతా వచ్చే వారం శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కుండువా కప్పుకోనున్నారనే తెలుస్తుంది. మరోవైపు అజిత్ పవార్ పార్టీలోని పలువురు నేతలు తమ శిబిరంతో సంప్రదింపులు జరుపుతున్నారంటూ శరద్ పవార్ ఇటీవల వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఇక భోసారి అసెంబ్లీ టికెట్ కోసం అజిత్ గవాహనే ప్రయత్నించారు. కానీ ఆయనకు టికెట్ కేటాయించేందు అజిత్ పవార్ నిరాకరించారు. దీంతో ఆయన రాజీనామా చేశారనే ఓ ప్రచారం అయితే నడుస్తుంది. అదీకాక సదరు అసెంబ్లీ స్థానం నుంచి గత రెండు పర్యాయాలు బీజేపీ అభ్యర్థి మహేశ్ లంగ్డే విజయం సాధిస్తు వస్తున్నారు. అయితే మహారాష్ట్రలో మహాయుతి కూటిమి అధికారంలో ఉంది. ఈ కూటమిలో శివసేన (శిండే), బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీలు ఉన్నాయి. దీంతో మరోసారి మహేశ్ లంగ్డేకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించే అవకాశాలున్నాయి. అదీకాక ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సైతం ఈ కూటమి కొన్ని సీట్లను మాత్రమే గెలుచుకుంది. చివరకు బారామతి నుంచి ఎన్సీపీ (శరద్ పవార్) అభ్యర్థిగా సుప్రియా సులే బరిలో దిగారు. ఆమెకు ప్రత్యర్థిగా అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేశారు. కానీ విజయం మాత్రం సుప్రియా సులేను వరించింది. అలాంటి పరిస్థితుల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం మహాయుతి కూటమికి ప్రజల ఏ మేరకు విశ్వసిస్తారనే సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ఇంకోవైపు కేంద్ర కేబినెట్‌లో సహాయ మంత్రి పదవి అజిత్ పవార్ పార్టీ నుంచి గెలిచిన ఒకే ఒక్క ఎంపీకి కేటాయించేందుకు మోదీ సుముఖత వ్యక్తం చేశారు. కానీ ఆ పదవి తీసుకునేందుకు అజిత్ పవార్ ససేమేరా అన్నారు. అయితే సునేత్ర పవార్‌ను రాజ్యసభకు పంపి.. తద్వారా మోదీ కేబినెట్‌లో ఆమెకు కీలక మంత్రి కేటాయించే లక్ష్యంతో అజిత్ పవార్ పావులు కదుపుతున్నారని సమాచారం. ఇక సునేత్రకు రాజ్యసభ సీటు కేటాయింపుపై ఆ పార్టీలోని కీలక నేత, మంత్రి చగన్ భుజబల్ సైతం తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సైతం ఆ పార్టీకి రాజీనామా చేసి.. శరద్ పవార్ పార్టీలో చేసే అవకాశాలు బలంగా ఉన్నాయి. అయితే శరద్ పవార్‌తో చగన్ భుజబల్ మంగళవారం భేటీ కావడం గమనార్హం.

# ఎపి పునర్నిర్మాణం కోసం ప్రయత్నాలు

(మొదటిపేజీ తరువాయి)

అందుకే అమరావతి చుట్టూ రహదారుల నిర్మాణం వేగంగా చేపట్టామని వివరించారు. సంపద సృష్టికి కొంత సమయం పడుతుందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం, రాజకీయ వివక్ష లేకుండా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. వైకాపా నేతలు అధికారం కోల్పోయి 2 నెలలు కూడా కాకముందే మైండ్ గేమ్ ఆడుతూ రాజకీయ విమర్శలు చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజాతీర్పుపై ఆత్మవిమర్శ చేసుకోకుండా వ్యవహరిస్తున్నారు. జీతాలు ఇవ్వాలి కాబట్టే కొంత అప్పులు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఢిల్లీలో మంత్రి సత్యకుమార్ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ ను సత్యకుమార్ బుధవారం కలిశారు. ఏపీలో రాజకీయ పరిస్థితుల గురించి జేపీ నడ్డాతో చర్చించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత గురించి చర్చించామని అన్నారు. సంస్థాగతంగా పార్టీ విస్తరించేందుకు ప్రయత్నాలు చేయాలని చూస్తున్నామని వివరించారు. జాతీయస్థాయిలో అధ్యక్ష మార్పులుంటాయని చెప్పారు. ఏపీలో మార్పులు ఉంటాయా లేదా అన్నది తాను చెప్పలేనని అన్నారు. రాష్ట్రంలో పరిస్థితులను వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించానని అన్నారు. అలాగే గత ప్రభుత్వం ఐదేళ్లుగా రాష్ట్రంలో ఆరోగ్య విభాగాన్ని భ్రష్టుపట్టించిన విధానాన్ని కూడా వివరించానని చెప్పారు. 11 టీచింగ్ మెడికల్ కాలేజీలు ఉంటే, 6 కాలేజీల్లో మాత్రమే కేటలాగ్స్ ఉన్నాయన్నారు. మిగతా 5 కాలేజీలకు కేటలాగ్స్ మంజూరు చేయాలని కోరానని అన్నారు. కేన్సర్‌కి సంబంధించి మరికొన్ని కేంద్రాలు మంజూరు చేయాలని కోరానని తెలిపారు. ఔంఊఓ నుంచి నిధులు మంజూరు చేసే ప్రొవిజన్ లేదన్నారు. అయితే రూ. 300 కోట్లు మంజూరు చేయాలని కోరానని అన్నారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను పాత జిల్లాల లెక్కన మంజూరు చేశారని తెలిపారు. కొత్తగా జిల్లాలు ఏర్పడ్డ నేపథ్యంలో ఆ ప్రకారం మంజూరు చేయాలి. గ్రామీణ ఆరోగ్య మందిర్ల నిర్మాణానికి సహకారం అందించాలి. ఆరోగ్య మందిర్లలో సిబ్బందికి జీతాలు చెల్లించడం కోసం రూ. 1,000 కోట్లు అందించాలి. అరాచక పాలన కారణంగా ఏపీ అన్ని రకాలుగా వెనుకబడింది. రాష్ట్రంలో గత 45 రోజులుగా అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించా. ఉచిత ఇసుక, సామాజిక భద్రత స్కీమ్స్ తదితర పథకాల గురించి చెప్పాను. సీఎం చంద్రబాబు ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ రాష్ట్రానికి ఏదో ఒకటి సాధించుకుని వెళ్తున్నారు. అమరావతి రింగ్ రోడ్డు ప్రాజెక్టు సామాన్య విషయం కాదు. భారత్ పెట్రో రిఫైనరీ, విశాఖ మెట్రో రైల్ ఇలా చాలా విభజన హామీలను సాధించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం అమరావతిని స్మశానం చేయడం కోసం పనిచేసింది. రింగ్ రోడ్ వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయేవి. విశాఖపట్నం మెట్రో విషయంలో డీపీఆర్ రివైజ్ చేసి పంపించమంటే ఇంతవరకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. విశాఖను పాలనా రాజధాని అన్నారు తప్ప చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. స్టాండర్డ్ ప్రొటోకాల్ ప్రకారం సీజనల్ వ్యాధుల గురించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

# నెల్లూరులో సందడి వాతావరణం

(మొదటిపేజీ తరువాయి)

పండుగను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 18 నుంచి ఈనెల 21 వరకు పండుగ జరగ నుంది. పండుగలో అత్యంత ముఖ్యమైన గంధం ఈనెల 18 న జరుగనుంది. గంధంకి సంభందించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు.. బారా షాహిద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. మామూలుగా మొహారం తరువాత రోజు నుంచి పండుగ ప్రారంభం అవుతుంది. అయితే ప్రతి ఏడాది ఒక రోజు ముందు నుంచే భక్తులు తాకిడి అధికంగా ఉంటుంది. ఈ ఏడాది సైతం పండుగకు ఒక రోజు ముందు నుంచే వేలాది మంది భక్తులు బారా షాహిద్ దర్గాకు తరలి వస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన పండుగకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దర్గా ప్రాంగణం మొత్తం రంగు రంగుల విద్యుత్ దీప కాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. స్వర్ణాల చెరువులో భక్తులు రొట్టెలు వదులు కునేందుకు వీలుగా ప్రత్యేక ప్లాట్ ఫామ్‌లు సిద్ధం చేశారు. పండుగకు వచ్చే భక్తులకు మంచి నీరు, భోజనం, పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. కోర్కెలు తీర్చాలని కోరుతూ అనేక రకాల రొట్టెలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఏ కోర్కె కోరుకుంటే ఆ రొట్టె తీసుకుంటారు. కోర్కె తీరిన వారు వచ్చే ఏడాది పండుగ నాడు తిరిగి చెల్లిస్తారు. ఎవరికైతే ఆ రొట్టె కావాలో వారు తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పండుగ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడ ఏ రొట్టె అందుబాటులో ఉందో తెలిసేలా స్వర్ణాల చెరువులో ప్రత్యేక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బారా షాహిద్ దర్గా పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగురు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు తగ్గట్టుగానే అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పండుగను విజయ వంతం చేసేందుకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. రొట్టెల పండుగకు పది లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారనే అంచనాలతో ఆ దిశగా ఏర్పాట్లు చేశారు.

# ధోవతి ధరించిన వ్యక్తికి మాల్‌లో అవమానం

**బెంగళూరు,జూలై 17 :** ధోవతి ధరించి వచ్చిన వృద్ధుడిని ఓ మాల్‌లో లోనికి రాని వ్వలేదు. ప్యాంట్ వేసుకొని వస్తేనే అనుమ తిస్తామని సెక్యూరిటీ సిబ్బంది ఆయనతో నిక్క చ్చిగా చెప్పడంతో అతను విస్తు పోయాడు. ఈ ఘటన బెంగళూరులోని జిటి మాల్‌లో చోటు చేసుకుంది. వృద్ధుడితో పాటు అతని కొడుకు కూడా మాల్‌కి వచ్చాడు. కొడుకు ఎంత అభ్యర్థిం చినా భద్రతా సిబ్బంది వినలేదు. తన తండ్రిని లోనికి అనుమతించాలని ఆ కొడుకు విజ్ఞప్తి చేస్తున్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. సదరు మాల్‌పై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. సినిమా కోసం వారు టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. దీంతో వారు మాల్ ప్రవేశద్వారం ద్వారా లోనికి వెళుతుండగా భద్రతా సిబ్బంది ఆ తండ్రీకొడుకులను నిలిపివేశారు. మాల్ నిబంధనల ప్రకారం ధోవతి ధరించిన వారికి లోనికి అనుమతి లేదని సెక్యూరిటీ సిబ్బంది వారితో వాదించారు. తన తండ్రి దూర ప్రాంతం నుంచి వచ్చారని, అప్పటికప్పుడు దుస్తులు మార్చుకునే సమయం దొరకలేదని, అందుకే వచ్చామని చెప్పినప్పటికీ సిబ్బంది వినలేదు. కచ్చితంగా ప్యాంట్ మార్చుకొని రావల్సిందేనని సూచించారట. ఈ వీడియోపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. వృద్ధుడికి ఇచ్చే గౌరవం ఇదా? అని కామెంట్ చేస్తున్నారు. ఈ అంశంపై బిజెపి జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ధోవతి ధరించినందుకు రైతులను తిట్టడం, అవమానించడం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి ధోవతి ధరిస్తారు కానీ? మాల్‌లోకి రైతును ధోవతితో అనుమతించరా అన్నారు.

# ఆల్మట్టి గేట్లు ఎత్తివేత

**బెంగళూరు,జూలై 17 :** కృష్ణానది పరివాహకగా ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణానదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ నిండుకుండలా తలపిస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 129టిఎంసీలు కాగా.. ఇప్పటికే 100 టీఎంసీలకు చేరుకుంది. రాగల నాలుగు రోజలపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడంతో అధికారులు ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తారు. దీంతో కృష్ణమ్మ తెలుగు రాష్ట్రాల వైపు పరుగులు పెడుతోంది. దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలోకి భారీగా వరద చేరుకుంటోంది. నారాయణపూర్ ప్రాజెక్టులో కూడా 37టీఎంసీల పూర్తి స్థాయి నిలువ సామర్థానికిగాను 28టిఎంసీల నీరు నిలువ ఉంది.దీంతో ఈరోజుతో నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశైలం డ్యామ్‌కు నీటిని వదలనున్నారు. మరోవైపు కేరళలో భారీ వర్షాలు కురుస్తుండటంతో భారత వాతావరణ శాఖ బుధవారం రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడటం, ఆస్తి నష్టం, రోడ్లపై నీరు నిలిచిపోవడం, అనేక ఎకరాల్లో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యాయి.

# 8 కోట్ల ఉద్యోగాలిచ్చారా.. ఎక్కడ..?

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యో గాలు కల్పించి రికార్డు సృష్టించిందని ప్రధాని ముంబ యిలో జరిగిన ఓ కార్యక్రమంలో చెప్పారు. అవ న్నీ అసత్య ప్రచారాలే. తాజాగా ముంబయి ఎయిర్‌పోర్టులో ఉపాధి కోసం నిరుద్యోగులు భారీగా తరలివెళ్లారు. ఈ పరిస్థితి దేశంలో నెలకొన్న నిరుద్యోగ సమస్య తీవ్రతకు అర్ధం పడుతోంది.' అని విమర్శించారు. బూటకపు వాగ్దానాల ద్వారా ప్రజల దృష్టిని మళ్లించకండి. దయచేసి యువతకు కొత్త అవకాశాలు కల్పించండి' అని కేంద్రాన్ని ఆమె కోరారు.

# పోలవరం నిధులపై స్పష్టత ఏది..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. ముక్కుపిండి విభజన సమస్యలపై పట్టుబట్టాల్సింది పోయి ? బీజేపీ పెద్దలకు జీ హుజూర్ అంటూ సలాంలు ఎందుకు కొడుతున్నారని నిలదీశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏర్పడి నెల రోజులు దాటినా.. మోడీతో గానీ ,ఇతర మంత్రులతో గానీ ఒక్క హామీ మీద ఎందుకు ప్రకటన చేయించలేక పోయారని ఏపీసీసీ చీఫ్ అడిగారు. గెలిచిన రోజు నుంచి నాలుగుసార్లు ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్ర ప్రయోజనాలపై ఒక్క ప్రకటన అయినా వచ్చిందా అని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదు అని కేంద్ర పెద్దలతో చెప్పించ గలిగారా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్ట్ కి నిధులపై స్పష్టత ఇచ్చారా ? రాజధాని నిర్మాణం పై కేంద్రం ఇచ్చే సహాయం ఏంటో చెప్పగలిగారా ? ఒడ్డు దాటేదాకా ఓడ మల్లన్న.. దాటక బోడి మల్లన్న ఇదే బీజేపీ సిద్దాంతం. బాబు గారు ఇప్పటికైనా కళ్లు తెరవడం మంచింది. మరోసారి రాష్ట్ర ప్రజల మనోభా వాలతో బీజేపీ ఆటలు అడుకుంటుంది అని గుర్తిస్తే మంచిదని అంటూ వైఎస్ షర్మిల హితవుపలికారు. కాగా...మరోసారి హస్తినకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కేంద్రమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి కేంద్రమంత్రికి వివరించారు.





# ఢిల్లీలో సీఎం చంద్రబాబు గృహప్రవేశం

## - ఢిల్లీ పర్యటన విజయవంతం : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**న్యూఢిల్లీ,జూలై 17:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీలో సీఎం అధికారిక నివాసం వన్ జనపథ్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. అనంతరం వన్ జనపథ్‌లో ఎపి భవన్ రెసిడెన్స్ కమిషనర్ లావు అగర్వాల్ తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడుకి కేంద్రంలో మంత్రిత్వ శాఖల పరంగా పెండింగ్ వున్న పనుల వివరాలు తెలియజేసినట్లు ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి సీఎం రమేష్ బాబు, ఎంపి లావు కృష్ణదేవరాయులు, కేంద్రవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, చిత్తూరు ఎంపి డి.ప్రసాద రావులతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.











ఇటీవల హైదరాబాద్‌లో కాళ్ళ సర్జరీ చేయించుకున్న స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని మార్కాపురంలోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు నాయకులు.

జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎ.ఆర్.దామోదర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ తదితర నాయకులు





తొలిఏకాదశి సందర్భంగా కేశవస్వామి పేటలోని వెంచేసి వున్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఆలయ ఈ.ఓ రమాదేవి, అయినాబాత్తిన ఘన శ్యామ్, తాతా ప్రసాద్, బెల్లం సత్యం, ఆత్మకూరి బ్రహ్మయ్య, శ్రీనా రెడ్డి పలువురు నాయకులు....

# నాగసాయిబాబా మందిరంలో శుద్ధ ఏకాదశి పూజలు

**విజయవాడ,(గవర్నర్‌పేట) జూలై 17 (ఆంధ్రపత్రిక):**ఆషాడ శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని లెనిన్ సెంటర్లోని ఓం శ్రీషిర్డినాగసాయిబాబా, నాగమానసాదేవి మందిరంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని వివిధ రకాల పూలతో అలంకరించి తొలి ఏకాదశి పండుగను ఘనంగా జరుపుకున్నారు. హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న పండుగ తొలి ఏకాదశి కావడంతో తెల్లవారు జామునుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకునేం దుకు మందిర వ్యవస్థాపకుడు సుధాస్వామి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. తెలుగు సంవత్సరంలో అన్ని పండుగలను వెంటపెట్టుకొచ్చే పండుగ కావడంతో నాగసాయిబాబా, నాగమానసాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.







# భీమిలి ఎర్రమట్టి తవ్వకాలకు అనుమతి లేదు

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టీకరణ

**విశాఖపట్నం, జూలై 17 (ఆంధ్రపత్రిక):**పర్యాటకంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న భీమిలి బీచ్ రోడ్డులోని ఎర్రమట్టి దిబ్బలు రోజురోజుకూ తరిగిపోతున్నాయి. రాత్రివేళల్లో తవ్వకాలు జరిపి మట్టి, ఇసుక తరలించుకుపోతున్నారు. గతంలో చిన్న చిన్న వ్యాన్లలో, మినీ ఆటోల్లో మట్టి తీసుకుపోతుండేవారు. ఇప్పుడు ఏకంగా జేసీబీలతోనే తవ్వకాలు చేపట్టినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఎర్రమట్టి దిబ్బలు సుమారు 1,195 ఎకరాల్లో విస్తరించి ఉండగా, వీటిలో 292 ఎకరాలను జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా భౌగోళిక వారసత్వ సంపదగా గుర్తించింది. పురావస్తు, పర్యాటక శాఖల అధికారులు రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఎర్రమట్టి దిబ్బలు కరిగిపోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భీమిలి ఎర్రమట్టి దిబ్బల తవ్వకాలపై స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మీడియాకు పలు కీలక విషయాలు వెల్లడించారు. ఎర్రమట్టి దిబ్బల తవ్వకాలకు కూటమి ప్రభుత్వం ఎలాంటి అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు.

భీమిలి ఎర్రమట్టి దెబ్బలను బుధవారం పరిశీలించారు. భీమిలి కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా తవ్వకాలు జరుగుతున్నాయని అన్నారు. తమ ప్రభుత్వం కేటాయించిందని సొసైటీ సభ్యులు చెబుతున్నారని.. తవ్వకాల సంబంధించి నంత వరకు ఎలాంటి అనుమతులు తీసుకో లేదని తేల్చిచెప్పారు. గత ఆరు నెలల నుంచి తవ్వకాలు జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ఈ విషయంపైన కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేయాలని కోరామని అన్నారు. అసలు ఎర్రమట్టి దిబ్బకు సంబంధించి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా వేస్తామని.. వాటి పరిధిని కచ్చితంగా నిర్ణయిస్తామని ప్రకటించారు. ఒకవేళ అవసరమైతే ప్రభుత్వమే ప్రత్యామ్నాయం ఆలోచించి దీన్ని టూరిజం పరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం పనులన్నీ నిలుపుదల చేశారని అన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా దీనిపైన ఒక నిర్ణయం తీసుకుంటుందని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.



ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా నియమితులైన ఎఆర్ దామోదర్ (ఐపిఎస్)ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు షేక్ నాసిర్..

# ఎపిలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు

## - తొలి విడత సీట్ల కేటాయింపు పక్రియ..

**అమరావతి, జూలై 17 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు తొలి విడత సీట్ల కేటాయింపు పక్రియను అధికారులు పూర్తి చేశారు. ఇటీవల తొలి విడత కౌన్సెలింగ్ నిర్వహించిన అధికా రులు బుధవారం మొదటి రౌండ్ సీట్ల కేటాయిం పునకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ మేరకు తమ అధికారిక వెబ్‌సైట్‌లో అలాట్‌మెంట్ ఆర్డర్‌ను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు వచ్చిందో తెలుసుకొనేందు కు హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాల్ని ఎంటర్ చేయాల్సి ఉంటుంది. షెడ్యూల్ ప్రకారం.. ఆయా కాలేజీల్లో సీట్లు పొందిన అభ్యర్థులు 17-22లోపు చేరాల్సి ఉంటుంది. జులై 19 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

# ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిన జగన్

## ఏకలవ్య జయంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల తమ సమస్యలు పరిష్కరించాలని ఆశాల వినతి

**పాలకొల్లు, జూలై 17 (ఆంధ్రపత్రిక):**మాజీ సిఎం జగన్ ఐదేళ్ల పాలనలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఎస్టీలను దగా, మోసం చేశారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గిరిజన హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏకలవ్యుడు జయంతి ఘనంగా నిర్వహించారు. ఏకలవ్యుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏకాగ్రతకు, గురుదక్షతకు ఏకలవ్యుడు పెట్టింది పేరు అని చెప్పారు. ఎస్టీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి జగన్ సంక్షేమాన్ని



పట్టించుకోలేదని మంత్రి చెప్పారు. ఎన్డీఏ కూటమి ఎస్టీ సంక్షేమానికి పెద్ద పేట వేసేలా ముందుకెళ్తుంది అన్నారు. యస్టీ యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు అధిక ప్రాధాన్యత మంత్రి నిమ్మల చెప్పారు. ఇంకా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆశా వర్కర్స్‌కి కనీస వేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా మార్పు చేయాలని సంబంధంలేని పనులు చేయించరాదని, ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని మొదలగు డిమాండ్లతో జిల్లాలోని పలువురు ఆశా వర్కర్లు బుధవారం రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతపత్రం సమర్పించారు. ఈ మేరకు పాలకొల్లులో మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని తక్షణ డిమాండ్లను వివరించారు. ఆశా నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని రాజకీయ జోక్యం తొలగించాలని కోరారు. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌ను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. దీర్ఘ కాలంగా పని చేస్తున్న ఆశా వర్కర్స్కు కనీస వేతనాలు చెల్లించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని కోరారు. 60 సంవత్సరాలు వయస్సు వచ్చేవరకు పనిచేయించుకొని ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించకుండానే తొలగించటం సరైంది కాదని వివరిం చారు. 62 సంవత్సరాల రిటైర్మెంట్ జిఓ వర్తింప చెయ్యాలని, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో చాలా మంది ఆశా వర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారన్నారు. ఆశావర్కర్స్ రోజు విలేజ్ క్లినిక్, సచివాలయాల లో ఉదయం 9 నుండి సాయంత్రం 5గంటల వరకు ఉండాలని, రెండు సార్లు రిజిస్టర్లో సంతకాలు చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఆశాల జిల్లా అధ్యక్షురాలు చింతపల్లి లక్ష్మి, కార్యదర్శి దిగుబాటి జ్యోతి, లారెన్స్ కుమారి, టి.అమ్మాజీ, బి.జానకి పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com